Reg. No. 1118. విడిపత్రిక అణ్ణన్నర

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Wednesday, 17-11-1943 No. 191

315844

చేతకాకపోతే లేచిపోరాదూ?

ప్రభుత్వంవారిఆహారవిధానం: దేశముఖ్‌గారి తీవ్రఖండన

సైనికశాఖ చాలా వృథా చేస్తున్నదని యూరోపియను సభ్యుని విమర్శ

న్యూ ఢిల్లీ, నవంబరు 16:—

సెంట్రల్ అసెంబ్లీ సేటిఉదయం సమావేశమైనపుడు లెబనాన్ స్వాతంత్ర్య సందర్భంలో భారత ప్రభుత్వవైఖరిని చర్చించటానికి సర్ అబ్దుల్ గజ్నవీ తెచ్చిన వితామతీర్మానం భారత ప్రభుత్వ బాధ్యతకు సంబంధించినది కాదని అధ్యక్షులు త్రోళ్లివేశారు. లెబనాన్ స్వాతంత్ర్యానికి బ్రిటిషు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు పరచమని భారతప్రభుత్వం వత్తిడి తేలేకపోయిందనీ, యుద్ధక్రమానికి నిరోధకంగానూ, మిత్రరాజ్యాల ఐక్యానికి వ్యతిరేకంగానూ ఫ్రెంచికమిటి వర్తించటం మానుకోవాలని గజ్నవీగారి తీర్మానం.

అన్నిటికన్న ప్రధానసమస్య

ఆహారసమస్య చర్చ జరగటానికి కిది యూడవరోజు. ఇవాళ ఆహారశాఖా కార్యదర్శి హుచింగ్సుగారు దేశంలోని ఆహారపరిస్థితినిగూర్చి ఇల్లా చెప్పారు. ఇప్పుడు ఏం చెయ్యాలని వాదోపవాదాలుచేస్తూ కూర్చోటానికి ఇది సమయంకాదు. దేశమంతటా ఒక్కవిధానాన్ని అమలుజరపటానికి పద్ధతులు నిర్ణయించాలి. మా ఆహారశాఖవారి లక్ష్యమేఅది. ఇది కొంతవరకు మనస్సుకుగూడా సంబంధించినది. అన్నివ్యవహారాలకన్న ఆహారసమస్య ప్రధానం కావాలి. ఇందుకు అన్నిశాఖలూకలసి పని చెయ్యాలి.

ఫుడ్ గ్రెయిన్సు కంట్రోలుఆర్డరు గట్టిగా అమలుపరచాలి. (కేకలు-మీ వెంతవరకు ఈ విషయంలో సఫలం కాగలిగారు?) ఆర్డరును అమలుజరిపేబాధ్యత రాష్ట్రప్రభుత్వాలది. సభ్యులు యేమైన సవరణలు సూచిస్తే నా కాక్షేపణలేదు. ఈ ఆర్డరును పురస్కరించుకొని ఏరాష్ట్రంలో ఎంతనిల్వవున్నదో, ఎంత అవసరమో నిర్ణయించగలుగుతున్నాము. సరలకంట్రోలు బాగా అమలు జరుపటానికి మేమెంతమాత్రం వెనుదీయం. ఇతర వస్తువులకు కంట్రోలు రావాలి. వాడుకదారులకు సరుకులభ్యంకావాలి. ఇక రేషనింగ్ ఎక్కడ అమలుజరిపితే అక్కడ ప్రజలు చాలామంది దానికి సుముఖంగానే వున్నారు. ఇందుకు మానసికంగానూ, ఆధ్యాత్మికంగానూ మార్పు కనిపించాలి (మీదర్మ పన్నాలతో మాకు పనిలేదు' అను కేకలు)

'చేతగాకపోతే చేతులు దులుపుకోవాలి'

డా॥ దేశముఖ్‌గారు నిన్నటి చావులకోసం తాము విచారించటం లేదనీ, రేపు రాబోయే చావులకు తాము ఆందోళన చెందుతున్నామన్నారు. "ఇవాళటిబెంగాల్ సమస్య రేపు భారతదేశమంతటి సమస్య కావచ్చు. ఈ క్షామం ఒకపద్ధతి ప్రకారం తెచ్చిపెట్టినట్లుంది. లేకుంటే ఇంత అధ్వాన్నంగా ప్రభుత్వం ఎందుకు వ్యవహరించాలి? యుద్ధకాలంలో ఎంత పొదుపుగా వర్తించాలో, రేషనింగు ఎల్లా జరపాలో సామాన్యవిషయాలే తెలియకపోతే మాకు చేతగాదని చెప్పి చేతులు దులుపుకొని బయటకు పోరాదూ? కాదు- మేము సమర్థులమేనంటే ఈ చేతగాని తనానికి క్షామమూ దీనికేం చెబుతారు? 150 ఏండ్లు దేశాన్ని దోచి, ప్రజలను పీల్చి పిప్పిచేసినా భారతీయులు వీరులని ఈ యుద్ధమే రుజువుచేసింది. దాని కిది ప్రతిఫలమా?"

'నాయకులను వదలండి'

దేశంలో బియ్యపు కరువును, విదేశాలనుమతులనుగూర్చి అఖిలచంద్ర దత్తాగారు ఆక్షేపిస్తూ ప్రజాసహకారం ప్రభుత్వానికి కావాలంటే కాంగ్రెసునాయకులను వదలవలెనన్నారు. ఈ సమస్యను పరిష్కరించటానికి వారు బాగా తగినవారు. వాళ్లు దీనికి పూనుకుంటున్నారంటేనే ప్రజల్లో విశ్వాసం కలుగుతుంది. ఈ నాలుగు రోజులూ క్షామకేంద్రాల్లో ఇంత తిండిపెడితే చాలదు మళ్లీ క్షామం రాకుండా నిర్మాణాత్మకమైన కార్యక్రమం అమలుజరుపవలసి వుంటుంది."

ఎంత ఎగుమతి చేశారు?

హుస్సేన్ భాయి లాల్జీ (స్వతంత్రపక్ష నాయకులు) గారు గత నాల్గేండ్లలోనూ భారతదేశంనుంచి ఎగుమతి ఎంత చేశారని అడిగారు. మిలిటరీ వాడకానికి అయిన సరుకు వివరాలు ఇచ్చారుగాని మిగత ఎగుమతులు "ఇంత" అని ప్రభుత్వం చెప్పిన పాపాన పోలేదు. ఇప్పుడు భారతదేశానికి

(4 వ పేజీ చూడుడు)

లెబనాన్‌లో ఫ్రెంచిబాధ్యతలు డీగాల్‌సేనాని వింత సమర్థన

ఇంకా శాంతిపరిస్థితులు నెలకొనలేదు

ఆల్జీర్స్, నవంబరు 16:—

లెబనాన్‌పట్ల తనకు గల బాధ్యతలను ఫ్రాన్సు పరిత్యజించడం అసంభవమనీ, అక్కడ ఫ్రెంచివారిస్థానం న్యాయశాస్త్ర రీత్యా సుదృఢకరమైనదనీ అంటూ ఫ్రెంచి విమోచనసంఘాధ్యక్షుడు డీగాల్ నేడు లెబనాన్ పరిస్థితిపై ఇలా ప్రకటించాడు "అంతర్జాతీయ సంధిపత్రములను తుంచివేయదగదు. లెబనాన్‌లో ఫ్రెంచివారి బాధ్యతలను లోకం గమనించవలెను."—

యుద్ధవ్యవహారరీత్యా లెబనానకు గల ప్రాముఖ్యాన్ని పేర్కొని తత్సందర్భవైఖరి డీగాల్ ఇలా అన్నాడు: "ఆ ప్రాంతంలో మిత్రమండలికి యుద్ధవ్యవహారరీత్యా ఏలాటి ఆటంకం ఏర్పడరాదు. లెబనాన్ సమస్య త్వరలో పరిష్కారం కాగలదు."

సమీపప్రాచ్య పరిస్థితియందు, అరబ్బీ ప్రజల రాజకీయభాగ్యనిర్ణయమందు శ్రద్ధకలిగిస్తున్న బ్రిటిషు ప్రభుత్వంతో ఫ్రెంచి విమోచన సంఘానికి ఏ విధమైన పేచీ లెబనాన్ మూలంగా రాలేదని విమోచనసంఘాధ్యక్షుని వాదం. యుద్ధసమయంలో నేస్తములను పీడిపోవలెనని తా నెన్నడ తలంచలేదట. లెబనాన్ స్వాతంత్ర్యానికి ఫ్రాన్సు ఏనాడూ విరోధి కాదట. సమాఖ్యకొరకై ఆందోళన సాగించిన అరబ్బుల ఆశయాలను సానుభూతిగల హృదయంతో ఫ్రెంచివారు గమనిస్తూ వుండినారట.

లెబనాన్‌లో శాంతి నెలకొనలేదు

లెబనాన్‌లో ఇప్పటికీ అశాంతి ప్రబలివున్నదనే తెలుస్తున్నది. శాంతవాతావరణం ఏర్పడిందని చెబుతున్న ఫ్రెంచివారి మాటలు ధ్రువపడలేదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి సందేశం.

బీరుట్‌లో అన్ని కార్యాలయములు దుకాణములు మూతపడివున్నవి. ఎవరికి ఎద్దే అధ్వర్యాన ఏర్పడిన కొత్తప్రభుత్వం దుకాణాలు తెరవబలసినదనీ, కార్యాలయాల పనిచేయవచ్చుననీ తెలియచేశారు. కాని ఇంతవరకు దుకాణాలుగాని కార్యాలయాలుగాని ఏవీ తెరవలేదు.

కాట్రూ బీరుట్ ఆగమనం

ఫ్రెంచి విమోచనసంఘప్రతినిధి జనరల్ కాట్రూ బీరుట్ చేరుకున్నాడు. బ్రిటిష్, ఫ్రెంచి అధికారులతో, ప్రతినిధులతో ఆయన చర్చలు సాగిస్తున్నాడు.

లెబనాన్ దూరంతములవలన బ్రిటిష్ తదితర మిత్రరాజ్యబలముల వ్యవహారములకు ఎట్టి ఆటంకము కలుగలేదు.

నిర్బంధచర్యలు: 'టైమ్స్' ఖండన

లెబనాన్ అల్లరులలో పదిమందిమాత్రమే మరణించారని ఫ్రెంచి విమోచనసంఘం అంటున్నదే, ఆఘోరం చాలదా అని లండన్ 'టైమ్స్'లో ప్రశ్నించారు. లెబనాన్ మంత్రిమండలి శాసనసభ కలిసి ఫ్రెంచి ధర్మకర్తృత్వశాసనాన్ని (మాండేట్) రద్దు కెక్కించడం సముచితంగాలేదు గాని దానికి ప్రతీకారంగా ఫ్రెంచివారవలంబించిన చర్యలు అతివిపరీతము లని చెప్పక తప్పదని ఆ పత్రిక అభిప్రాయపడినది.

లెబనాన్‌లో ఫ్రెంచి అధికార్లు తప్పిదం చేసి వుండవచ్చును గాని, డీగాల్‌విరోధులు లండన్‌లో ప్రచారంచేసే అభిప్రాయాలలో అతిశయోక్తి అలంకారములు ఏమాత్రం వున్నవో, ఆమాత్రం లెబనాన్ సాయుధ సంఘర్షణ వర్తమానంలో కూడా వుండవచ్చునని 'డెయిలీ వర్కర్' అభిప్రాయం.

ఫ్రెంచిచర్య: ట్రాన్స్‌జోర్డాన్ నిరసన

లెబనాన్‌లో ఫ్రెంచిచర్యను నిరసిస్తూ ట్రాన్స్ జోర్డాన్ ప్రభుత్వం బ్రిటిషు పార్లమెంటుకు వర్తమానం పంపింది. అమీర్ అబ్దుల్లా ఈప్రాంతానికి అధిపతి. ఇక్కడి ప్రజలు అత్యధికసంఖ్యాకులు అరబ్బులు. క్రైస్తవులుకూడా జనాభాలో చాలామంది వున్నారు.

టాంజియర్ ముస్లిముల ఆగ్రహం

లెబనాన్ పరిస్థితి టాంజియర్ ముస్లిములకు ఆగ్రహావేశాలను కలిగించింది. ఫ్రెంచివారు తమ వాగ్దానమును సఫలీకృతం చేయవలెనని వారి వాదం. ఫ్రెంచివారి మాటలు నమ్మి ఇంతకాలము లెబనాన్ సిరియావాసులు తమ ఆశయసిద్ధికై వేచివుండిరి గదా అని వారు ప్రశ్నిస్తున్నారు.

వెండెల్ విల్కీకి విజ్ఞప్తి

లెబనాన్‌వాసులు డుండనీ డ్రు కారనీ, స్వాతంత్ర్యసిద్ధిని కోరిన ప్రజాతంత్రవాదులేననీ, అందుచేత వెండెల్ విల్కీ జోక్యం కల్పించుకోవలెననీ ఇరాక్ మాజీప్రధాన మంత్రులు ఇద్దరు నేడు ప్రకటించారు.

లెబనాన్ సిరియాల అరబ్బీనాయకులు, ఇరాక్ ప్రజానాయకులు ఇరాక్ ప్రధానిని, రీజెంటును ఒత్తిడిచేసి, లెబనాన్‌లో ఫ్రెంచిచర్యను ఇంకా గట్టిగా నిరసించమని బలవంతపెడుతున్నారు.

సిరియా ప్రభుత్వ చర్య

లెబనాన్ సమస్యా పరిష్కారంకొరకు తాను కొంత కృషి అప్పుడే సాగించిందని, ఇక లెబనాన్ ప్రజలు శాంతించి వుండడం మేలనీ సిరియా ప్రభుత్వం లెబనాన్ వాసులను హెచ్చరించింది.

లెబనాన్ సమస్యను చర్చించడానికి ఈజిప్టు ప్రతినిధి ఇటీవల సిరియావచ్చి యుండెను.

డఫ్ కూపర్ ఆల్జీయర్సులో బ్రిటిషు ప్రతినిధి

ఆల్జీయర్స్, నవంబరు 16:—

ఫ్రెంచి జాతీయవిమోచన సంఘానికి బ్రిటిషుప్రతినిధిగ డఫ్‌కూపరుగారు నియమించబడినారు. వీరు ఆల్జీయర్సుకు విచ్చేస్తున్నవార్త ధృవపడ్డది.

* * *

'మా వ్యవహారాల్లో తలదూర్చవద్దు'

చర్చిలుకు అమెరికా పత్రిక సలహా

న్యూయార్కు, నవంబరు 17:—

అమెరికా అధ్యక్ష ఎన్నికల సందర్భవైఖరిచర్చిల్ ప్రధాని ఒకవ్యాఖ్య "అమెరికన్" పత్రికలో పెద్ద విమర్శకు గురియైనది.

అమెరికాను యుద్ధంలోకి చర్చిల్ దింపడమే ఘనకార్యం. స్వయంగా అంతటితో ఆయన ఆత్మసంతృప్తి పొందవలెను. అమెరికా అంతరంగిక వ్యవహారాలను సైతం ఆయన చక్కపెట్టడానికి ప్రయత్నించరాదని ఆ పత్రిక వ్యాఖ్యానించింది. చర్చిల్ పెట్ట దూయా బసవన్నలవలె ఆతడిపార్టీ ప్రవర్తిస్తుంది. గనుక అక్కడ అతడు ఏం చెప్పినా సరిపోతుందని కూడా ఆ పత్రిక ధ్వనించింది.

చర్చిలు అన్నమాట ఇది. అమెరికా అధ్యక్ష ఎన్నికలు వచ్చే సంవత్సరం మంచి సమయంలో జరుగబోతున్నవి. సమయ సందర్భాలు కలిసివస్తున్నవి.

దానిపై ఆపత్రిక ఇలా వ్యాఖ్యానించింది:—

"ఈముక్క అనడంలో చర్చిల్ భావమేమి? అమెరికా అధ్యక్షుని ఎన్నికలు సమయానుకూలంగా వచ్చేవికావు. 4 సంవత్సరాల కొకపర్యాయం ప్రభుత్వం విధించిన నిబంధనావళిప్రకారం ఎన్నికలుజరుగుతవి."

ఆస్ట్రేలియావాసినే నియమించడం సబబు

గ్లస్టరు నియామకంగురించి ఒక కార్మికనాయకుని విమర్శ

మెల్బోర్న్, నవంబరు 16:—

ఆస్ట్రేలియా గవర్నరు జనరల్ పదవికి గ్లస్టరుప్రభువు నియామకాన్ని విక్టోరియా రాష్ట్రీయ కార్మిక నాయకుడు లవ్‌గ్రూవ్ నేడు ఒక పౌరసభలో ఈ విధంగా విమర్శించాడు.

"ఆస్ట్రేలియాకు స్వదేశీయుడు గవర్నరు జనరల్‌గా నియామకం కావడం సముచితం. అదే కార్మికపక్షపు అభిమతం. అందుచేత ఆ పదవికి గ్లస్టరుప్రభువు నియామకం కార్మికపక్షపు అభిప్రాయానికి భిన్నంగా వున్నది."

గోమెలు వెనుకభాగంలో రష్యనుసేన చేరింది

రష్యనుమాయలకు హాల్ ఈడెన్లు లోబడిరా?

మాస్కో నిర్ణయములవై కార్డెల్‌హాల్ వ్యాఖ్యానము

వాషింగటను, నవంబరు 16:—

ఇక పోలండ్ సరిహద్దును చేరడానికి సోవియట్‌సేన 280 మైళ్లు పోవలసివున్నదని మెక్సికోలోని రష్యారాయబారి చేసిన ప్రకటన పెద్ద గొడవ తెచ్చిపెట్టింది. మెక్సికోనుండి 'న్యూయార్కుటైమ్సు'కు రచ్చిన ఒక వర్తమానంలో ఇలా కనుపించింది: "ఈ పెద్దమనిషి ఉపన్యాసాన్ని బట్టి చూడగా, మాస్కోలో కార్డెల్‌హాల్ అంథోనీ ఈడెన్ ఉభయులు పోలండు సరిహద్దువిషయంలో రష్యనుల మాటలకు లోబడిపోయినారు."

పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాస్కోలో రహస్యపు టాడంబడికలు లేవని కార్డెల్‌హాల్ (అమెరికా విదేశాంగ మంత్రి) స్పష్టీకరించాడు.

ప్రెసిడెంట్ రూజ్‌వెల్టు మార్షల్ స్టాలిన్ ప్రధాని చర్చిలుల సమావేశంలో ఈ విషయం చర్చకు రాగలదని అంటున్నాడు.

మాస్కో నిర్ణయములవల్ల మిత్రమండలి సభ్యులలో అభిప్రాయ భేదములనే విషబీజములను చల్లడానికి శత్రువులకు అవకాశమైపోయిందని "ఇజ్వెస్తియా" చేసిన వ్యాఖ్యను మాస్కో రేడియోలో ప్రకటించారు.

స్వతంత్ర జర్మన్ పక్షం రూపుమాపు

మాస్కోలో నాలుగు ప్రభుత్వముల విదేశాంగమంత్రులు పెట్టిన సంతకములు గల సంధిపత్రం ఏర్పడడంతో స్వతంత్ర జర్మన్ పక్షం దానంతటదే రూపుమాసిపోయిందని లోకం భావించవచ్చునని కార్డెల్‌హాల్ పత్రికాప్రతినిధుల సభలో ప్రకటించాడు.

యుద్ధానంతరం జర్మన్ రాజకీయ భాగ్యనిర్ణయం ఒక అంతర్జాతీయ మిత్రరాజ్య సంఘంద్వారా జరుగుతుంది. అందులో మాస్కో చర్చలలో పాల్గొన్న నాలుగు ప్రభుత్వప్రతినిధులేకాక, ఇంకా ఇతర ప్రభుత్వాల ప్రతినిధులుకైతం వుంటారని కూడా ఆసభలో కార్డెల్‌హాల్ స్పష్టీకరించాడు. మిత్రమండలిసేనలు ఇటలీనుంచి తరలివెళ్లినతర్వాత కొంతకాలంవరకు మిత్రరాజ్యసంఘం ఒకటి ఇటలీ పరిపాలన సాగిస్తుండట.

ఏది యెట్లున్నప్పటికీ వివిధరాజ్యాల ప్రాంతీయకలహాలు, సరిహద్దుతగవులు తీర్చే పని యుద్ధానంతరమే పెట్టుకుండా మనం అందరు కలిసి అనుకున్నట్లు అమెరికా విదేశాంగమంత్రి విశదీకరించాడు.

బ్రిటిష్‌వైశత్రుదాడి

లండన్, నవంబరు 16:—

జర్మన్ విమానాలు కొన్నివచ్చి దక్షిణ, నైరృతి ఇంగ్లండు భాగాలపై దాడి జరిపినవి. కొన్ని ఇండ్లు కూలినవి. నలుగురు మరణించారు. దాదాపు 20 మందికి గాయములు తగిలినవి.

కొరోస్టెను పతనం సమీపిస్తోంది

మాస్కో, నవంబరు 16:—

రష్యనుసేన కాగనోవిచ్ పట్టుకొనటవల్ల ప్రిపెట్‌నది నీటిమునదిలో సంగమించే చోటుకు రష్యను సేన చేరింది. ఓడ్రూచ్‌కు 25 మైళ్లకు లోపుగ వుంది. కోరోస్టెను యెప్పుడు రష్యనుసేన వశమౌతుందా అని మాస్కోలో రష్యను ప్రభుత్వం ఆతురతతో గంటగంటకూ నిరీక్షిస్తోంది. కోరోస్టెను రష్యను వశంకాగానే ఆరష్యను సేన బగ్‌నది వైపుకు పోతుంది.

కేపుకు వుత్తరంగా డెమెఖీ అను పట్టణమును రష్యనులు పట్టుకొన్నారు. ఇది రెకెట్సుకు పడమరగా 7 మైళ్లలో వుంది. వైటు రష్యాలోని దక్షిణభాగంలో ముఖ్యస్థానమైన గోమెలు నగరం వెనుకవైపుకు రష్యనుసేన చేరింది. ఇప్పుడు గోమెలునగరానికి మూడు వైపుల చుట్టూ రష్యనుసేన చేరియున్నది. గోమెలుకు పడమటివైపుకు నీపరునదినిదాటి రష్యనుసేన విశేషంగా వస్తోంది. డెమెఖీ రైలుస్టేషనును రష్యనులు ఆక్రమించుటవల్లనే జర్మను దుర్దశ్రేణి అచట భేదింపబడినట్లయింది. ఆరీతిగా భేదించుటవల్ల ఏర్పడిన మార్గముమీదుగానే రష్యను సేన వచ్చి గోమెలునగరానికి వెనుకభాగంలో అనగా పశ్చిమంగా చేరుతోంది. మూడు నాలుగు రోజుల క్రిందటివరకు డెమెఖీ స్టేషనుపడ్డ జర్మను సేనలు ఉన్నాయి. అక్కడినుంచి గోమెలులోని జర్మనుసేనలకు సప్లయిలు పోతూఉండేవి. రష్యనులు గోమెలు వెనుకవైపునచేరి దానిని ఆవరించుటవల్ల గోమెలు నగరంలో ఉన్న జర్మను సైన్యం తగ్గింది. జర్మను లీ ప్రాంతంలో చాలాజనాన్ని నష్టపడి చాలా మోటారులారీలను నష్టపడి పారిపోతున్నారు.

రష్యనువశమైన పట్టణాలు

కోరోస్టెనువైపుగా పోరుచున్న రష్యను సేన (1) జెపోనిచీ, (2) ట్రుచింకా అను పట్టణాలను 60 గ్రామాలను ఆక్రమించింది.

జట్రామీరుకు ఆగ్నేయంగా జరిగిన పోరాటంలో ఒక జర్మనుపటాలం పూర్తిగా రూపుమాపబడింది.

నార్వేపై అమెరికనువిమానాలదాడి

లండను, నవంబరు 16:—

అమెరికన్ విమానాలు నార్వేపై నేడు దాడిజరిపినవి. ఇదివరకు ఒక బ్రిటిషు సబ్‌మెరైనువల్ల దెబ్బతిని చెడిపోయిన 'టిర్పిట్జ్' నౌకను భద్రంగా తీసుకరమ్మని జర్మనులు ఒక క్రూయిజర్ నౌకను పంపినట్లున్నారు. ఆనౌక నార్వే ఉత్తరతీరంలో తారాడే ఈసమయంలోనే అమెరికన్ భారీ బాంబర్ విమానాలు ఈదాడి జరపడం గమనించదగిన విషయం.

అట్లాంటిక్కు ప్రణాళిక ఈజిప్టుప్రభుత్వామోదం

కెయిరో, నవంబరు 16:—

అట్లాంటిక్కు ప్రణాళికను యీజిప్టు మంత్రివర్గం నేడు ఆమోదించింది.

ఫెడ్రల్‌కోర్టు అధికారవిస్తరణ

పార్లమెంటులో చట్టం ప్రతిపాదింపబడును

(స్వకీయవిలేఖరి)

ఢిల్లీ, నవంబరు 16:—

ఫెడరలుకోర్టుయొక్క విచారణాధికారమును విస్తరింపజేసే చట్టమొకటి పార్లమెంటు సభలో బడ్జెటు సమావేశమందు ప్రతిపాదింపబడునని తెలియుచున్నది.

ఇండియారాజ్యాంగచట్టములోని సెక్షనులకు సంబంధించినధర్మసమస్యకాకపోయినప్పటికీ, కేంద్ర శాసనసభివారి చట్టములనుగాని, రాష్ట్రీయశాసనసభలచే శాసింపబడిన చట్టములను గాని సరిగా అన్వయించవలసిన వివాదములు కలిగినప్పుడు కూడా ఫెడరలు కోర్టుకు అప్పీలు చేయవచ్చుననియు, అట్టి అప్పీళ్లను కూడా విచారించుటకు ఫెడరలు కోర్టుకు అప్పీలు విచారణాధికార మందునట్లుగా ఫెడరలుకోర్టుయొక్క విచారణాధికారమును విస్తరింపజేయుటకు శాసనసభకు అధికార మున్నదని ఇండియా రాజ్యాంగచట్టములోని 206 సెక్షనులో నిర్వచింపబడెను.

ఇప్పుడు ప్రతిపాదింపబడే చట్టములో ఫెడరలుకోర్టువారు విచారించదగిన వివాదములు ఎంత మొత్తములకు సంబంధించినవై యుండవలెనో ఆవ్యాజ్యకారణ మొత్తపు పరిమితి కూడా యీ బిల్లులో నిర్వచింపబడును. ఈచట్టము శాసింపబడిన పిమ్మట ఫెడరలుకోర్టుకు అధమపక్షం కొత్తగా యిద్దరు న్యాయమూర్తులను నియమిస్తారని ఊహించుచున్నారు.

జనరలు జిరో సేనాధిపత్యం రాజీనామా

అందువల్ల ఏర్పడు చిక్కులు

లండను, నవంబరు 17:—

జనరలు జిరో స్వతంత్ర ఫ్రెంచిప్రభుత్వ వర్గము తాలూకు సేనాధిపత్యమునకు రాజీనామా యివ్వవచ్చును. అందువల్ల కొన్ని చిక్కులు ఏర్పడునని ఆల్జీర్సులోని రూటరు విలేఖరి వ్రాస్తున్నాడు.

ఈసేనాధిపత్యానికి అతడు అనేక పర్యాయములు రాజీనామా యివ్వడానికి సిద్ధమై ఉపసంహరించుకొనెను. ఆయన రాజీనామా విషయమై, నేడు ఫ్రెంచి స్వాతంత్ర్య కమిటీ చర్చించింది. ఫ్రెంచి సైన్యంలో 15 మంది ఆఫీసర్లను విచీ ప్రభుత్వాభిమానం కలవారనే కారణంచేత తొలగించారు. ఫ్రెంచి సైన్యాన్ని యీ విధంగా సంస్కరించడం బాగాలేదని జనరలు జిరోగారు ఆక్షేపించారు.

ఫ్రెంచి స్వాతంత్ర్య కమిటీవారు సేనాధిపత్యమును జిరోగారు విరమించ రాదని కోరుచున్నారు. ప్రత్యేకంగా యీ విషయం ఆయనకు విజ్ఞాపించుచున్నారు.

హిట్లర్ ముసోలినీ సమావేశం

జూరిక్, నవంబరు 16:—

ముసోలినీ హిట్లరును సందర్శించే నిమిత్తం జర్మనీ వెళ్లినాడట.

తృప్తి, ప్రశాంతత



సరియగు మార్గముగా పండ్లను తోము

కొనుటకు యేమీ ఖర్చు లేదు!



ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 15-8-1942 తేదీన ఏలూరు వాస్తవ్యులు లేటు, కుప్పా వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు వ్రాసిన విల్లు ప్రకారం వారి తాలూకు స్థిరచరాస్తులు వారి జ్యేష్ఠపుత్రుడున్నూ, శాక్షియింటున్నూ, అయిన పోతరుచ్చి వెంకటరామ కృష్ణకు పదరు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు 29-10-43 తేదీన చనిపోయినందున సంక్రమించినవి. సదరహస్తులలో యితరుల కెవ్వరికిన్నీ ఎట్టి హక్కులన్నూ లేవని తెల్పుకునేది.

ద్రోణంరాజు కోదండరామమూర్తి,
అడ్వకేటు.
ఏలూరు, 14-11-43.

లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవుడిహిమచే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు1/12/- సం॥ర ఫలితం నెలలవారీ రు 2.
పండిత సేమాని సోమేశంశర్మ, కాకినాడ.

చలికాలము-ఆరోగ్యము

"నిక్సాల్" సేవించడానికి శీతకాలమే ప్రశస్తమైనది. దృఢంగా పస్తువకలిగియుండాలనుకుంటే, నేటినుంచే "నిక్సాల్" సేవించండి. ఇప్పుడు లభించే జౌషధా లన్నింటిలోకి, స్త్రీపురుషులకు "నిక్సాల్" దివ్యమైన బలవర్ధకౌషధము. పురుషులకు పెండిపూతగల గుళికలు, స్త్రీలకు బంగారుపూతగల గుళికలు. వెల: పెద్దప్యాకెట్టు రు. 8/- చిన్నప్యాకెట్టు రు. 3-4-0. పోస్టేజి వేరు.

మీకు అసాధారణపటుత్వం కావాలనుకుంటే "స్పెషల్ నిక్సాల్"ను వాడండి. మొట్టమొదటిరోజునే మీకు మంచి గుణం యిస్తుంది. "స్పెషల్ నిక్సాల్" వివాహం అయినవారికి మాత్రమే, బ్రహ్మచారులకు కాదు. వెల: పెద్ద సీసా రు. 50/-, చిన్న సీసా రు. 12-8-0, పోస్టేజి వేరు.

మీ లోకల్ కెమిస్టులవద్ద లభించకపోయినచో దిగువ అడ్రెసుకు ఆర్డరు పంపుడు.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
NASH & ELLIS,
Prospect Chambers annexe,
Hornby Road, Fort, Bombay.

ప్రముఖ సౌరిబాబుగారి
క్షీరవర్ధని
పిల్లపాలనువృద్ధిచేయును. అన్నిచోట్ల దొరుకును
ఆయుర్వేద నిలయము, బెజవాడ

ఆమె ఆరోగ్యమే మీ సౌఖ్యము!

మీ భార్యకు సమస్త స్త్రీ వ్యాధులను నివారించే ఉత్తమ ఆరోగ్య పోషక రసాయనం శాంతి అశోక యిచ్చి ఆమె ఆరోగ్యాన్ని కాపాడుకున్నారా? శాంతి అశోకలో దానిలోని రసాయన వస్తువులకు తోడు అనేక శతాబ్దాలనుంచీ స్త్రీ వ్యాధులను పోగొట్టడానికి ఉపయోగింపబడుతూ వున్న దేశీయ ఓషధి అశోక చేరివున్నది.

శాంతిఅశోక
ఉత్తమ గర్భాశయ రోగనివారిణి
శాంతి కుటీరం
తణుకు - పశ్చిమ గోదావరి జిల్లా.
సోల్ ఏజెంట్లు:- శ్రీ కృష్ణా జనరల్ స్టోర్స్ తణుకు.

SANKASTRA

చందాదేట్లు తగ్గింపు

15-11-43 నుండి ఆంధ్రదినపత్రిక వెల, చందాదేట్లు ఈ దిగువ తెల్పిన ప్రకారము మార్చినాము. ఇదివరలో చెల్లించిన చందాలు పై తేదీనుండి క్రొత్తరేట్ల ప్రకారము సరిపుచ్చబడును.

ఆంధ్ర దినపత్రిక:—విడిపత్రిక అణన్నర
ఆంధ్ర వారపత్రిక: విడిపత్రిక మూడణాలు

వారపత్రిక సహా చందా		వారపత్రిక మినహా చందా	
నెలకు	రు 3-4-0		రు 2-8-0
3 నెలలకు	రు 9-6-0		రు 7-6-0
6 నెలలకు	రు 18-8-0		రు 14-8-0
1 సం॥కు	రు 36-0-0		రు 28-0-0
వారపత్రిక సంవత్సరం చందా			రు 9-12-0
డిటో అర్ధసం॥ర చందా			రు 5-0-0

మేనేజరు.

గంటలపంచాంగం

స్వభాను వ॥ కార్తీక బ॥ షష్ఠి 1943 నం॥ నవంబరు 18 గురువారం

సూ॥ మ ఉ 11-59 పుష్య సా 5-58 వర్జ్యం లేదు.

బ॥ సప్తమి నవంబరు 19 శుక్రవారం

సూ॥ స మ 2-5 అ॥శే రా 8-34 వర్జ్యం ఉ 8-10 ల 9-56 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ కార్తిక బ॥ పంచమి బుధవారము

మద్యనిషేధానికి స్వస్తి

మద్యనిషేధ శాసనమును "తాత్కాలికము"గ నుపసంహరించుచుంటిమని మదరాసు ప్రభుత్వమువారు గావించిన ప్రకటన, యెవరికీ గాని ఆశ్చర్యము గల్గించునటి తలంపము. కాంగ్రెసు పక్ష మధికారమున నున్న కొలదికాలములో గావించిన ప్రజాక్షేమకరము లగు సంస్కరణలలో చాలభాగము అధికారవర్గమున కేమాత్రము నిష్టము లేదను విషయము జగద్విదితము. అడ్వైజరుల పరిపాలనారంభమైన దాది అధికారవర్గ మీ సంస్కరణల నొక టొకటిగా రద్దు చేయుచు వచ్చుచున్నది. అందుచే, కాంగ్రెసు మంత్రివర్గము ప్రారంభించిన సంస్కరణలలో కెల్ల నుత్తమమగు మద్యనిషేధవిధానము గూడ అధికారవర్గపు కత్తి ప్రేటులకు నేడో రేపో గురియగునని పలువురు భయపడుచుండకపోలేదు.

ప్రభుత్వము వారీ చర్యను సమర్థించుకొనుటకుగాను ప్రకటనయందు, మద్యపాన నిషేధము ఫలప్రదముగా లేదని నిరూపించుటకు చాల శ్రమించిరి. అందుకు నిషేధ విధాన మమలులోనున్న జిల్లాలలో, నేరముల సంఖ్య 4 వేల వరకు పెరిగెననియు, నిషేధ విధానమును గురించి ప్రజ లిదివరకువలె ఉత్సాహముతో ప్రచార మొనర్చుట లేదనియు మాత్రమే వీరు గావించిన ఆరోపణలు - మద్యపాన నిషేధకు వంటి అత్యంత ప్రధానమగు చట్టమును రద్దుచేయుటకు నిజముగ నిడితగిన కారణములని యెవరును చెప్పజాలరు. గత మూడు వత్సరములలోనూ, ప్రముఖులగు ప్రజాసేవకులలో చాలమందిని ప్రభుత్వము వారు కారాగారముల యందు నిర్బంధించి యుంచిరి. గ్రామమునందు గాని పట్టణములయందు గాని ప్రజలు స్వేచ్ఛగ సభలు జరుపుకొనుట కిదివరకు గల అవకాశములను గూడ చాలవరకు తొలగించిరి. అట్టివో, ప్రజానాయకులు, మద్యనిషేధమునుగురించి ప్రచార మొనర్చుట లేదనియు, అందుచే ప్రజా సహకారము తగ్గినదనియు చెప్పుట కంటె హాస్యాస్పద ముండునా!

ఇక, మద్యనిషేధ నేరముల గురించి. వీనిసంఖ్య నిజముగ పెరిగినదే యనుకొందుము. నిషేధవిధానమువలన, లక్షలకొలది కార్మికుల ఆర్థికస్థితి బాగుపడిన దనియు, ప్రజల కుటుంబజీవన మెపుడు సౌఖ్యప్రదముగ నడచుచున్న దనియు, ఇతర నేరముల సంఖ్యలు తగ్గిన దనియు, ప్రభుత్వమువారే గదా తమ నివేదికలయం దంగీకరించి యుండిరి. నిషేధవిధానముచే సౌఖ్యపడుచున్న లక్షలకొలది ప్రజలతో పోల్చిన యెడల, ఇంకను త్రాగుడుకారుకు నేరము లొనర్చిన నాల్గు వేల మంది ఏ మాత్రము! అనేక లక్షల జనాభా గల నాల్గు జిల్లాలలో కొలది మంది శాసనము నుల్లంఘించిరను కారణముచే, శాసనము నే రద్దుచేసిన ప్రభుత్వ మెచ్చట నైన కలదా? నేరములు హెచ్చినపుడు ప్రభుత్వముయొక్క కర్తవ్య మేమి? నేరములనరికట్టుటయా లేక, శాసనమునే రద్దు చేసుకొనుటా? ఒక్క నిషేధ నేరములే గాదు, ఇటీవల గొన్ని వత్సరములుగ అబ్కారీశాఖ ముక్రిందగూడ నేరములు హెచ్చుచున్నట్లు ప్రభుత్వనివేదికలే దెలుపుచున్నవి. అయినను ప్రభుత్వమువారు దానిని, "నేరములు కనిపెట్టుటకుందు అబ్కారీ శాఖవా రెక్కువ మరుకుగా పనిచేసిరి"ని మెచ్చుకొనిరే గాని, నేరములు హెచ్చినవని, అబ్కారీ శాసనమును రద్దుచేయలేదు,

నిషేధవిధానమును రద్దుచేయుటకు ప్రభుత్వమువారీ ప్రకటనయందు మరి యొక విచిత్ర మగు వాదమును గూడ కనిపెట్టిరి. కల్లుందు జీవకృత్తులు విశేషముగ నున్నవట. అవి ఆహారముగ నుపయోగించునట. అందుచే ప్రస్తుతము ఆహారపదార్థములు తగినంతగ లభించుచే చిక్కుపడుచున్న పాటకజనుకీ మద్యము లభింపకుండజేయుట భావ్యము గాదట. అనగా, "ఆహారమునకు బదులు కల్లు త్రాగి బ్రతుకవలసిన"దనియేగదా తిండికి అల్లాడుచుండు పాటకజనులు ప్రభుత్వమొనగు హితవు. నాగరికమని చెప్పుకొను ఏ ప్రభుత్వముగాని తమ ప్రజల కిట్టి నలహాయొసగుటకు సిగ్గుపడదా? అంతియగాక ఇదంతయు పాటకజనులపై నిజమగు అభిమానమేయైనచో, వారికి, ప్రభుత్వమువారీమద్యము నుచితముగ నెందుకు సప్లయిచేయరాదు. నిషేధ ముపసంహరింపబడుచున్న నాల్గు జిల్లాలయందును, ప్రభుత్వమువారిపుడు కల్లు గీతచెట్ల నుంకములను ఎందుకు హెచ్చింపవలెను. దానివలన పాటకజనులకు కల్లు ధర మరింత హెచ్చదా! పాటకజనుల ఆకలి చల్లార్చుటకు నాతురపడుచున్న అధికారవర్గపు వైఖరియేనా ఇది!

మద్యనిషేధ శాసనము నీ విధముగ రద్దుచేయుటలో, అధికారవర్గమును, గవర్నరును గూడ, చాల నిరంకుశముగ వ్యవహరించిరని చెప్పకతప్పదు. నిషేధవిధానము నీ దేశమునందలిమూఢమతములును గూడ బలపరచుచున్నవి. ఎన్నియో వత్సరములు ప్రజలలో ప్రచారము జరిగిన పిదప, పూర్తిగ ప్రజాప్రతినిధులు మాత్రమే గల చట్టసభలచే నీ శాసనము గావింపబడెను. ఆ సభలం దీ శాసనము ఇంచు మించు సభ్యులందర చేతను ఆమోదింపబడినది. ఇపుడు గూడ ప్రజలయందత్యధిక సంఖ్యాకులు నిషేధమునే వాంఛించుచుండిరి. అట్టి శాసనము నిపుడు గవర్నరుగారు ఒక్క కలము పోటుతో రద్దుచేయుట కంటె అధికార దుర్వినియోగముండదు. చెన్నరాష్ట్రి ప్రజాభిప్రాయముయెడలను, అధికారవర్గమునకు గల తృణీకార భావమున కింతకంటె ప్రబల నిదర్శన ముండదు.

బ్రిటిష్‌సేన అక్యాబ్ దాటిపోయింది

పంచమసైన్య రంగంలో జర్మనుల రక్షణసన్నాహాలు

లండను, నవంబరు 16:—

రోమునగరం ప్రక్కగా పోయే రహస్తా మీద బ్రిటిషుసేనలు ఉన్నాయి. అక్యాబ్ స్థానానికి ఉత్తరంగా బ్రిటిషు అష్టమసైన్యం ముందుకుపోయి, ఒక ఎత్తయిన ప్రదేశాన్ని ఆక్రమించింది. అక్యాబ్‌ను గత అదివారం బ్రిటిషుసేనలు పట్టుకొన్నాయి. అది సాంగ్రోనదికి దక్షిణంగా 5 మైళ్ళ దూరంలో ఉంది. అడ్రియాటిక్కు కోస్తాకు 11 మైళ్ల దూరంలో ఉంది. హంటర్జులీవద్ద జర్మనుసేనలతో పోరాటం జరిగింది. ఇది సాంగ్రోనదికి తూర్పుగా 4 మైళ్ల దూరంలో ఉంది

అమెరికను పంచమ సైన్యం యిప్పుడు చేరియున్న చోట జర్మనులు చాలా బలమైన రక్షణ స్థానములనేర్పాటు చేసికొనియున్నారు. మాంటిగ్రోనువద్ద కొంత ప్రదేశాన్ని అమెరికనులు విడిచిపెట్టవలసి వచ్చింది. పెనాగ్రోకు ఉత్తరంగా మాంటిగ్రోసు ఉంది.

జర్మనులు వెనుకకు పారిపోవుచు అనేక గ్రామములను తగులబెట్టిపోతున్నారు. ఆమంటలతో ఆకాశం ఎర్రగా ప్రకాశిస్తోంది పెస్కారారేవును ఓట్రోనా రేవును ధ్వంసం చేస్తున్నారు. సాంగ్రోనదిమీదనున్న వంతెనలను అన్ని ధ్వంసంచేశారు. బ్రిటిషు అష్టమసైన్యం అందువల్లనే సాంగ్రోనద్దాని సులభంగా దాటలేకుండా ఉంది. వర్షాలవల్లనూ, ఘంటు ఎక్కువగా కురియడంవల్లనూ ముందునడక సాగడంలేదు.

లీరాసులో తీవ్రపోరాటం

నిరంతర జర్మను విమాన దాడులు

లండను, నవంబరు 15:—

టర్కీ కోస్తాకు సమీపంగాఉన్న డోడెకనీసు దీవులలో చేకిన లీరాను దీవిలోని మిత్రసేనలపై జర్మనువిమానాలు తీవ్ర నిరంతర దాడి సాగిస్తున్నాయి. మిత్రసేనలు కదలకుండా ఉన్నాయి. మెట్టమీదజరిగే యుద్ధంలో కొత్తమార్పు లేమీలేవు. బ్రిటిషు సేనలు ఇటాలియనుసేనలు ఊపిరి సలుపకుండా యుద్ధం చేస్తున్నాయి. లీరాసులో జరిగేయుద్ధంలో మంచి పరిస్థితి ఏర్పడినది కెయిరోరేడియో ప్రకటించింది. జర్మనసేనకే చాలానష్టం కలుగుతోంది. ఆ దీవిలోని పశ్చిమ కోస్తాలో జర్మనుల ప్రతిఘటనతగ్గింది. గుర్తాసముద్రానికి తూర్పుగా అజవిలోని పశ్చిమ కోస్తాలో జర్మనులకి ఒక్క చేరువుస్థలం మిగిలియున్నదని ఆల్జీర్సు రేడియో ప్రకటించింది.

ఉభయసేనలకు పోరాటం జరుగుచున్నదని మాత్రం జర్మనుప్రభుత్వం ప్రకటించింది శత్రుస్థావరములమీదను, వారినావలమీదను మిత్రవిమానాలు తీవ్రంగా దాడిజరుపుచునే ఉన్నవి. అమెరికను విమానాలు శత్రుడిస్టాయరునావమీద నూటిగా బాంబువేసెను.

కొన్ని గ్రీకుసేనలు లీరాను దారిలో జర్మనుసేనల ఇనుకభాగంలో దిగి జర్మనులను తరిమివేసెనని అచటినుంచి టర్కీకి వచ్చిన కాందిశీకులు అన్నారు.

అరిందాబద్దను గురుగా సముద్రతీరమువద్దను బ్రిటిషువారికి అనుకూలపరిస్థితి ఏర్పడింది కోస్తావెంట జర్మను లున్నప్పటికి వారి అచటనుండి కదలుటకు వీలులేకుండా మిత్రసేనలు వారిని అరికట్టివేసినవి.

యోశాన్యకోస్తా ప్రాంతంలో జర్మనులకొంతప్రదేశం వదలుకొన్నారు. ఎట్నాటికి రేవులో మాత్రమే జర్మనులకు స్థావరం ఉంది. ఇది గురుగా సముద్ర ప్రాంతానికి దిగువగా వుంది. కాని లీరాసుపట్టణంవరకు జర్మనుసేన విస్తరించలేదు.

ఇచాంగువద్ద చైనాసేనల విజయం

హాకోను చైనాసేనలు ఆక్రమించెను

చుంకింగు, నవంబరు 16:—

యాంగ్జీనది మధ్యప్రాంతాలలో జపాన సైనికశ్రేణిని చైనాసేనలు ఛేదించెను ఇచాంగు సమీపంలో ఉన్న హాకో. చైనాసేనలు ఆక్రమించాయి. చికియాంగు రాష్ట్రంలోని పిమేరుపట్టణాలలో జపాన సేనలు ప్రవేశించాయి.

హోనానురాష్ట్రంలో పీకింగు-హాంకో మార్గం రైలుమార్గంమీద నున్న సిన్యాంగు సమీపంలో ఉన్న జపాను సైనిక స్థావరములపై చైనాసేనలుదండెత్తెను. చాలా బలమైన ప్రదేశాలను చైనాసేనలు పట్టుకొన్నవి.

లెబెనానులో తిరుగుబాట్లు

మాజీ సైనికశాఖామంత్రి నాయకత్వం

కెయిరో, నవంబరు 17:—

లెబెనానులోని మాజీ సైనికశాఖామంత్రియగు ఎమెరు ఎంజితు అర్సలాను నాయకత్వమున మాజీమతస్థులున్ను, క్రైస్తవులున్ను చాలామంది ఆయుధాలతో సహా బీరూటుకు 20 మైళ్లదూరంలోవున్న కొండలలో చేరియున్నారు. మాజీమతస్థులకు అర్సలానరనాయకులు ఇంతవరకు ప్రాంతీయ ప్రభుత్వవర్గంలోని 30 మంది కార్యదర్శులు అరెస్టుకాకుండా తప్పించుకొనిపోయినారు. ఫ్రెంచిసేనలు లేనిచోట వారు ప్రతిరోజూ సమావేశ మవుతున్నారు.

లెబెనానులో కోర్టులన్నీ మూసివేశారు. న్యాయస్థానులు రెండురోజుల నుంచీ కోర్టులకు రావడం లేదు.

48 మంది ప్రభుత్వకార్యదర్శులు అరెస్టు అయినారు. ప్రధానియగు రియాదు సోలుగారి పక్షము వహించినందుకై అరెస్టు అయినారు. మాజీమతస్థులు తిరుగుబాట్లు చేస్తే ఫ్రెంచిసైనికులు తుపాకులు కాల్చగా పెజనులకొలది జనం చచ్చిపోయినారు.

లెబనాను మంత్రులను విడిచిపెట్టాలి

లండను టైమ్సు హితోపదేశం

లండను, నవంబరు 17:—

లెబనానులోని అరెస్టు అయిన మంత్రులను విడుదలచేసి వారిపనులను వారు చేసుకోనీయవలెను అని లండను టైమ్సు పత్రిక నేడు హితోపదేశముచేయుచు వ్రాసెను. లెబనాను ప్రజలకు స్వాతంత్ర్యం ఇచ్చేటయితే వాయిదావేసి నిలిపియుంచుటకు వీలులేదు. అట్టి ప్రజాస్వాతంత్ర్య ప్రభుత్వ ప్రణాళికను ఫ్రెంచి స్వాతంత్ర్యపక్ష ప్రభుత్వ కమిటీతయారుచేసింది. చాలా జాగ్రత్తతో ఆ ప్రణాళికను తయారుచేసింది. కాని ఆ ప్రణాళిక వెల్లడి కాలేదు.

లెబనానులో ప్రతినిధిగా డెలిగేటు జనరలుగా హెట్లాగారు రియమింపబడిరి. లెబనానులో అరెస్టులు ఆపుచేయించాడా? ఫ్రెంచి స్వాతంత్ర్య ప్రభుత్వవర్గం చేయించిందా? అదే ఇంకా వివాదాంశంగావుంది. ఆ విషయం ఎట్లవున్నా లెబనానులో ప్రజాశాంతి ఏర్పడాలి బ్రిటిషువారికి ఫ్రెంచివారికిగల సంబంధ సామరస్యానికి భంగం కలుగకుండా వుండడం అన్నింటికన్న ప్రధానం.

లెబనాన్: అమెరికా

కార్డెల్‌హుల్ ప్రసంగం

వాషింగ్టను, నవంబరు 16:—

లెబనాన్ వ్యవహారాల అనేక ప్రభుత్వాల ద్వారా ముఖ్యంగా ఈజిప్టు ప్రభుత్వం ద్వారా తమకు తెలిసిందనీ, అదరవిషయమై చేయదగినదేదో అమెరికా చేయదలచుకున్నదనీ అమెరికా విదేశాంగమంత్రి కార్డెల్‌హుల్ నేడు పత్రికా విలేఖరుల సభలో ప్రకటించాడు.

లెబనాన్: ఇరాక్: ఈజిప్టు

ఈజిప్టులోని ఇరాక్ ప్రతినిధి నహాస్ పాషాను కలుసుకొని, లెబనాన్ ఆశయసిద్ధికోసం ఇరాక్ ప్రభుత్వం పాటుపడడానికి సిద్ధంగా వున్నదని స్పష్టీకరించాడు.

బీరుట్‌లో మిత్రకాల్పుల శబ్దం

బీరుట్‌లో మిత్రకాల్పుల శబ్దం వినిపించింది. నగరంలో ట్రాములు నడవటంలేదు నిన్న వాటిని తిరిగి నడిపించడానికి ప్రయత్నం జరిగిందికాని, మళ్లీ చిన్నచిన్న సంఘర్షణలు జరిగినవని తెలిసినతర్వాత ట్రాములు నడక చెంటనే నిల్చిపోయింది.

నగరంలో కర్ఫ్యూ ఉత్తరువులో కొంచెం సడలింపు కలిగిందని బీరుట్ రేడియోలో ప్రకటించారు. ఇదివరకు సాయంత్రం ఆరు గంటలనుంచి కర్ఫ్యూ అమలు జరిగేది. ఇప్పుడుమాత్రం ఎనిమిదిన్నరనుంచీ కర్ఫ్యూ కాలం ఆరంభమవుతుందట.

ఎసెంబ్లీ కాంగ్రెసుపక్ష డిప్యూటీ లీడరు

న్యూఢిల్లీ, నవంబరు 16:—

కేంద్రశాసనసభలోని కాంగ్రెసుసభ్యుడు వాకీ ఉపనాయకునిగా అబ్దుల్ కయూంగారిని ఎన్నుకున్నారు. ఇదివరకు ఈ స్థానం కీర్తిశేషులైన సత్యమూర్తిగారిది. అబ్దుల్ కయూం సరిహద్దు రాష్ట్రవాసి.

ధాన్యరవాణానిబంధనల మార్పు

మదరాసు, నవంబరు 16:—

ఒకజిల్లానుండి యింకొకజిల్లాకు అనుమతి లేకుండా ఆహారధాన్యం రవాణాచేయడం అనుమతిలేకుండా జరిపినచో ఆ పరిసరపు అధికారులు శిక్షపరచుకొనవచ్చు నని 1-6-43 తేదీన గావించిన ఉత్తరువును రిజిస్ట్రాబోర్డువారు నిన్న ప్రకటించిరి.

(4-వ పేజీ తరువాయి)

శ్రీ ఎన్. ఎం. జోషిగారు వివారణ జరపాలనేదాన్ని సమర్థిస్తూ సభవారంతా ఇందుకు ఆమోదించాలన్నారు. "మనలో మనకు విభేదాలవల్ల ఇంతకాలం మనమంతా బాధపడ్డాం. మన విభేదాలవల్ల బెంగాలీవ బాధపడనివ్వవద్దు. వ్యవసాయం బెంగాలులో కట్టుబాటుగా లేకపోవటం ఖర్చికి ముఖ్యకారణం. ప్రభుత్వం ఎల్లాగో రాజీనామా నివ్వరు. రాజీనామా నివ్వమనటానికి కూడ అధికారంలేదు. అందువల్ల మనచేతగాలేదని ప్రభుత్వం వప్పుకోవటానికి ఆస్కారమవుండ నవసరంలేదు. భారతప్రభుత్వం ధైర్యంగా వర్తించాలి. గ్రిగరీ సిఫార్సులను ఆచరణలో పెట్టాలి. ధరలకంట్రోలు ధైర్యంగా అమలుపరచాలి ధరలు ఇప్పుడు ఇష్టపరీతంగా వున్నాయి. పేదవాళ్లకు పౌరసరలకు లభించేట్లు చెయ్యాలి. నెలకు 41,000 టన్నుల చొప్పున దిగుమతులు వస్తూంటే 5 లక్షల టన్నుల గోధుమ వచ్చేటప్పటికి 80 మాసాలు పడుతుంది.

ఆంధ్రోని (ఆంగ్లో ఇండియన్) గారు సైన్యభారం, ఖైదీలభారం, రక్షణార్థుల భారం అదిభరకున్న 30 లక్షల టన్నుల గోధుమకు దోహదం చేసినవన్నారు. సైన్యంలో చాలా వృథా అవుతున్నమాట నిజమే. కుద్దబ్బైదీల సందర్భంలో గూడా వృథా అవుతోంది. ఇవన్నీ తోడై చాల లక్షల మందికి అన్నం కరువై పోయింది. స్వకరంగా జరిపినంతవరకూ రేషనింగ్ బాగానే పనిచేస్తుంది. ప్రభుత్వంలో సరియైన పొందికా కనిపించదు. బాగా ఆరగించేవాళ్లు బుద్ధిబలం తక్కువైనవాళ్లున్నూ పైపోటీలో వున్నారు. కడుపునిండా తిండిలేనివాళ్లు ఆత్మస్థైర్యం లేనివాళ్లు క్రిందిమెట్టులో వున్నారు. బాగా పనిచేసే సిబ్బందిని ప్రభుత్వం సమకూర్చుకోవాలి.

అంతటితో సభ లేవటికి వాయిదా వేయబడింది.

బర్మా సరిహద్దులో శత్రుసంఘర్షణ

ఎన్ పర్వతాలలో జపాను సేనలకు నష్టం

న్యూఢిల్లీ, నవంబరు 16:—

ఇండియా బర్మా సరిహద్దులవద్ద జపాను సేనలకు బ్రిటిషు సేనలకు చిన్న సంఘర్షణలు జరుగుచునే యున్నవి. చిన్ పర్వతాలలోను మొన్నటలోనున్న కొన్ని అగ్రసేనలలో ఎక్కువగా యీ ఘర్షణలు జరిగినవని యింకియా ప్రభుత్వం ప్రకటిస్తోంది.

నవంబరు 13 తేదీన 14 తేదీన జపాను సైనికులు కొందరు చిన్ పర్వతాల ఉత్తర ప్రాంతంలోని బ్రిటిషుసైనిక స్థావరము కొకదానిని పట్టుకోవలెనని పదేపదే ప్రయత్నించారు. అప్పుడు జపానుసైనికులలో చాలామంది నష్టపడ్డారు. ఇంకా కొంచెం దక్షిణంగా ఫాలాముకు పడమరగానున్న ఉత్తరంగానున్న జపానుసైనికులు ముందుకు చొచ్చుకొనిరావాలని ప్రయత్నిస్తూవుంటే మన బ్రిటిషు సైనికులు శత్రువుకు చాలా కష్ట నష్టాలపాలు చేస్తున్నారు.

ఆంధ్రవేవరు మిల్సు

నేలబొగ్గులేక పనిచేయుటలేదు

రాజమహేంద్రవరము, నవంబరు 16:—

నేలబొగ్గు లేనికారణమున నవంబరు పదవ తేదీనుండి రాజమహేంద్రవర ఆంధ్ర వేవరుమిల్సు పనిచేయుటలేదు.

నేలబొగ్గు సప్లయి సరిగా లేనందున నవంబరు మొదటివారములో కూడ ఆంధ్ర వేవరుమిల్సు సరిగా పనిచేయలేకపోయినవి.

సిగరెట్టు వర్తకులకు "ఫలక్‌నూమా" మరియు "కూచ్ బీహార్" సిగరెట్ల
రెజిస్టారుచేసిన తిరిగి అమ్మకమునకు సిద్ధంగా నున్నవి.
చారీ అండ్ చారీ లిమిటెడ్.
మానేజింగు ఏజెంట్లు:—కూచ్ బీహార్ టుబాకోస్ లిమిటెడ్, 2/6, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు.

నానకో
రబ్బర్ వర్క్సు, కోయంబత్తూరు.
ముందు జాగ్రత్త పడితే యెంతో ఆదా అవుతుంది
మీ మైర్లు, కొన్నవుయొక్క మొదటి పొర బయటపడకముందే, రీబిల్డింగుకు నానకో రబ్బర్‌వర్క్సుకు పంపి జాగ్రత్త చేసుకొనండి.

మద్రాసు అండ్ సదరన్ మహారాటా రైల్వే కంపెనీ, లిమిటెడ్.
(ఇంగ్లాండులో స్థాపితం.)
ఈ పత్రికలో 2-11-43వ తేదీన 200 బస్తాల శెనగపప్పు యేలంలో అమ్మబడునని ప్రకటింపబడిన యేలం అమ్మకము నిలిపివేయబడుట.
దిగువ తెలిపిన సరుకు, సదరు సరుకు యజమానులలో యింకను ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుచున్నందున, యీపత్రికలో 2-11-43 తేదీన ప్రకటించిన విధముగా వేలము 22-11-43 తేదీన జరుగదని యిందుమూలముగా తెలియజేయడమయినది.
కన్సైనీ మెంటు: 200 బస్తాల శెనగపప్పు (తూకం 500 మణుగులు) ది 6-4-43 వ తేదీ యిన్వాయిస్ నెం. 1 క్రింద గ్వాలియర్‌నుంచి రాయపురమునకు బుక్ చేయబడి రాయపురమునకు ది 22-4-43 వ తేదీన చేరి అప్పటినుంచి డెలివరీ కాకుండా అక్కడనే నిలవ వున్నది.
పంపినవారి పేరు: శ్రీ రాంముత్తా ప్రసాద్, ఇందర్‌గంజ్, లష్కర్, గ్వాలియర్.
ఇన్వాయిస్ చేయబడిన కన్‌సైనీ: శ్రీ గణేశ్‌రాం జగన్నాథ్, ఇందర్‌గంజ్, లష్కర్, గ్వాలియర్.
ఎండార్సు చేయబడిన కన్‌సైనీ: మురళీధర్ శంకర్‌లాల్ గారు, శంకర్ లాల్ మిల్సు, నయాగంజ్, ఆగ్రా.
మద్రాసు, 17-11-43. } టి. స్టీఫెన్‌సన్, చీఫ్ కమర్షియల్ మేనేజరు.

యింగ్లీషు డాక్టర్లు, ఆయుర్వేదవైద్యులు, యునానివారికీలచే నాచబడి దేశమంతట ఖ్యాతిగాంచిన మూలికా తైలము. ఏ చర్మవ్యాధి యైనను సరే తప్పక మాన్పును. జమున ప్రతిడబ్బా లమ్మబడును. పెద్దడబ్బా రు. 0-12-0. చిన్నడబ్బా 0-2-6
తయారుచేయువారు:- పిసాయ్ కెమికల్ వర్క్సు, గుంతకల్.
మద్రాసు యేజంట్లు:- మెసర్సు. ఎట్లెడ్ ట్రేడ్ యేజన్సీస్, త్యాగరాయనగర్.

వసంత కుసుమాకరం

అతిమూత్రము, మధుమేహము, జీర్ణించిన శుక్రవ్యాధులు, శుక్లనష్టము, నరముల బలహీనత, క్షయ, పాండువుమున్నగు రోగములకు వజ్రాయుధము. శరీరకాంతిని, శుక్రవృద్ధిని, నరములకు పటుత్వమును కలుగజేయును.

వెల తులం 1 కి రు. 16-0-0.

ధన్వంతరీ ఔషధాలయము

కాకినాడ.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటక మనిన ఒకని జీవితమును నమస్కారముగా మూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విపమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు, 11 నాటకముల 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

క్రొత్తరకం గడియారాలు

స్విడ్జర్లాండు నుంచి యిప్పుడే దిగుమతైనవి.



2 సంవత్సరాలు వ్రాతపూర్వకమగు గ్యారంటీ. ఖచ్చితమైన లివర్ మూవ్‌మెంట్లు.

5½''' సైజు రౌండ్ గోల్డు కేసు.
15 జాయిల్స్ గల లివర్ మూవ్‌మెంటు.
మూసిపోని వక్కు జ్యాకుగల టానూ లేక క్వాంగ్యులర్ కేసులు రు. 65.



7¾/11''' సైజు రెక్టాంగ్యులర్ షేపు
4 జాయిల్స్ గల లివర్ మూవ్‌మెంటు
గోల్డు గోల్డు కేసు రు. 45.

రెక్టాంగ్యులర్ లేక టానూ షేపులు
4 జాయిల్స్ గల లివర్ మూవ్‌మెంటు
క్రోమియం లేక గిల్టు కేసులు రు. 40.

AT THE SIGN OF THE CLOCK TOWER
P. Orr & Sons Ltd
MADRAS 100 ANGAMUNDI RANGOON
POST BOX No 2121 MADRAS



Local Agents:—
THE GENERAL ELECTRIC CO., INDIA LTD
MAGNET HOUSE, Mount Road, Madras & at
Bangalore, Coimbatore & Hyderabad.

మద్యనిషేధచట్టం రద్దు

ప్రభుత్వంవారి ప్రకటన

కల్లులో సత్తువ గలదట

చట్టుపన్ను మొక్కువ చేసిరి

మదరాసు, నవంబరు 16:—

మదరాసు ప్రభుత్వంవారు యిట్లు ప్రకటించిరి:—

మద్యనిషేధము 1937 అక్టోబరు 1 న తేదీన సేలంజిల్లాలోను తరువాత చిత్తూరు, కడప జిల్లాలలో 1938 అక్టోబరులోను, ఉత్తర ఆర్కాడుజిల్లాలో 1939 అక్టోబరులోను అమలు జరుపబడినది. అది యెంతవరకు జయప్రదంగా అమలు జరిగెనో ప్రభుత్వవారు శ్రద్ధగా గమనించుచుండిరి.

ఈ మద్యనిషేధంవలన గ్రామములందలి పేదవారు లాభం పొందిరని అంగీకరించుచు గొంగసారాయివ్యాపారం, దానికి సంబంధించిన నేరాలు చాలా పెరిగిపోయిందనీ దాని నివారణకు తెలుపుచుండిరి. సేలంజిల్లాలో దొంగసారాయి తయారుచేసిన నేరాలు 1938 - 39 లో 144 నుండి వరుసగ ప్రతి యేడు 434, 978, 1134 వరకు 1942-43 సరికి పెరిగెను. 1943 సంll సెప్టెంబరునాటికి అంతమయ్యే అర్ధసంవత్సరంలోగా అటువంటి కేసులు 677 జరిగెను. అంతకు ముందువత్సరం అదే కాలమున 467 యుండెను. అట్లే దొంగతనంగా స్పిరిట్లు తయారు చేసిన కేసులనూడి 1938-39 లో 105 నుండి వరుసగ 142; 277; 1012 వరకును, 1943 అర్ధసంవత్సరంలో 771 (నిగుడు 687) వరకును పెరిగినవి. కడప, చిత్తూరు, ఉత్తరార్కాడులందు కూడ యిటువంటి నేరాలు పెరిగినవి. ఈ కింద నేరాలు యీ మూడు జిల్లాలలోను జరిగిన వివరము కలవు: —

సంవత్సరం.	కేసులసంఖ్య
1940-41	1182
1941-42	3579
1942-43	3751
1943-44 అర్ధసంవత్సరం	2661

ఈ సంఖ్యలను బట్టి మద్యనిషేధం జయప్రదంగా జరుగలేదనియు, చట్టం అమలు జరిగిన జిల్లాలందు ప్రజలు దొంగతనంగా మద్యం చేసుకొని త్రాగుచున్నారనియు, ఇదియు చాల హానికరమగు సరకనియు స్పష్టమగుచున్నది.

దొంగసారాయి వ్యాపార నేరముల నిగ్రహంలకై శిక్షలు 2 సంll కఠిన శిక్షగా 6000 జరిమానా వరకు పెంచుచు 1942 డిసెంబరులో చట్టం సవరించబడెను. ఇది జరిగినాక గూడ 1943 జూనుతో అంతమయ్యే మూడు నెలలందు కేసులు అధికమగన్న చాల పెరిగిన వని రిజిస్ట్రారు వారు తెలుపుచున్నారు. 1943 జూన్ 30 వ తేదీతో అంతమయ్యే మూడు నెలందు ఉత్తరార్కాడులో తప్ప తక్కిన జిల్లాలన్నింటి యందు నేరాలు యింకను హెచ్చినవి. ఆర్కాడులో 265 నుండి 256 వరకు కొద్దిగ తగ్గినవి. కనుక చట్టం సవరణవలన లాభం లేకపోయింది.

ప్రజాదరణ లేదు

మద్యనిషేధచట్టం గాచించబడినప్పుడు ప్రజల కుండిన ఉత్సాహం తగ్గిపోయింది. నేరాలసంఖ్యలు తరుగు ప్రకటించుచున్నప్పు, యిటీవల కొన్నివత్సరములనుండి అధికారులతగులప్రచారం జరుగలేదు. చట్టాన్ని అమలుజరిపి నేరస్థులను పట్టుకొనుటకు ప్రభుత్వోద్యోగులకు ప్రజలసహకారం లేదనే చెప్పవచ్చు. అట్టిసహకారం లేనిచో చట్టం అమలుజరుపుట అసాధ్యం; చట్టం ఇంకను అమలునందుంటే, న్యాయమార్గమునకు అడ్డొచ్చి కెక్కువ యిబ్బందివారు మగుదురు

ఆహారపు విలువ

నోట్లు అధికచెలామణి అవకాశములను తగ్గించుటకు రాబడి అవకాశము లన్నింటిని ఉపయోగించి ఖర్చుమార్గములను పెంచటనే అరయుట అవసరము.

దొంగవ్యాపారంవల్ల వస్తున్న లాభాలు పన్నుల రూపమున పోతున్నది. మద్యనిషేధం నిలిపి వేయుటవలనను పన్నే ఆదనపు రాబడులను ప్రభుత్వంవారు అనేక విధముల తప్పక సంపాదించవలసి వస్తున్న దగుపు, పరవల నష్టము ప్రాప్తించు, ఆహారపదార్థములను సంపాదించి సేవనించువిధానంవలన పంటలు పండిన రీతిని ఆహారపదార్థములు కలతపడుచున్నవి. కనుకనుమతులు యీ యేడు సుమారు 2.25 అడుగుల ఖర్చుకావచ్చును.

ఆహారపదార్థములు కలతపడుచున్నయెడల యీ రోగులలో, ప్రత్యేకించి పెద్దలకు, అప్పుడే తీవ్రపరిణామాలు ఆహారపు విలువ పెరుగుచున్నవనియు, అట్టి కార్యక్రమ సరకులకు కేటాయింపు చేయవలయు.

కాబట్టి, సరకులకొరకు యీ నిధి చట్టంలో కొన్ని కొత్తనిబంధనలు చేర్చి, అనగా 1944 జనవరి 1 వ తేదీనుండి మద్యనిషేధ సుంకాలు విధించుటకు ఆవశ్యకమని తలచుచున్నారు. త్రాగుడు తగ్గించవలసి వచ్చినవారు ఆ డబ్బు వల్లనలిలో చెల్లింపవలెను. చట్టంలో సూచ్యమగుయే నియమాలు రద్దుచేయవలసిన, ప్రస్తుత మంత్రి (ఆనరు) గారు ప్రకటించిరి.

నాయకుల విడుదలకు జాతీయైక్యతను కృషి

'ఆంధ్రవిద్యార్థి సంఘం ఇండియాకు మకుటం'

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి మహాసభలో అధ్యక్షు, ప్రారంభకుల ప్రసంగాలు

(స్వకీయవిలేఖరి)

గుంటూరు, నవంబరు 15:—

నిన్న సాయంత్రము గాంధిపార్కులో శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారి అధ్యక్షతన క్రింద 9 వ ఆంధ్రరాష్ట్ర విద్యార్థిమహాసభ జరిగెను. 19 జతల ఎద్దులు యీడ్చు రథమందు ప్రదర్శనగా వచ్చిన నాయకులతో ఎఱ్ఱజండాతో పట్టణ ముఖ్యవీధులలో ఒక గొప్ప ఊరేగింపు జరిగెను. ఊరేగింపు పూర్తి కాగానే విద్యార్థులు గాంధిపార్కు చేరిరి. గొప్పసభ జరిగెను. వివిధ జిల్లాలనుండి సుమారు 400 మంది విద్యార్థులు వచ్చియుండిరి. అందులో విద్యార్థినులు కూడ కలరు.

సభా ప్రారంభమున ఆహ్వానసంఘాధ్యక్షులైన శ్రీయుత కే. వి. యస్. ప్రసాదరావుగారు సభకు వచ్చినవారికి స్వాగతి సుపరిచితి.

సభాప్రారంభకుల ప్రసంగం

సభా ప్రారంభకులైన అఖిల భారత విద్యార్థి మహాసభ కార్యదర్శియైన శ్రీయుత ప్రశాంత పన్యాల్ గారు ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘము, అఖిల భారత విద్యార్థి సంఘమునకు శిరోభూషణముగ నున్నదనియు, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘములో 11,000 సభ్యత్వము కలిగియుండుట గర్వింపవలసిన విషయమనియు చెప్పిరి.

తర్వాత బెంగాలు దేశములోని తెమపాలనుగూర్చి చెప్పుచు తిండిలేక ఒక వారమునకు అనేకులు బెంగాలులో మరణించుచున్నారనియు, పరిస్థితులు చక్కబడనియెడల 6 నెలలలో బెంగాలు రాష్ట్రములోని జనాభా అధికముగ క్షీణించగలదని నుడివిరి. యువతీయువకులు, ఆహారము కొరకు నీచవృత్తి నవలంబించుచున్నారనియు, అందువలన యిటువంటి సమయమందు భారతీయులందరికై, కాంగ్రెసు నాయకులను చెఱసాలలనుండి విముక్తిచేయ ప్రయత్నించి ఆహారసమస్యను, పరిష్కరింపవలెనని నుడివిరి.

డాక్టరు సుబ్బరాయను, శాలిపట్నం, గండయ్య మద్రాసురాష్ట్ర విద్యార్థిసంఘ వారు పంపిన సందేశములు సభలో చదువబడెను.

అధ్యక్షుని ప్రసంగము

పిమ్మట అధ్యక్షులు సుందరయ్యగారు మాట్లాడుచు, ప్రతివిద్యార్థియొక్క కర్తవ్యం ప్రధానమగు ఫాసిజం నిరోధపరచుటకునియు, తమలోని నీతికలు మూపుకొనుటకునియు, జాతీయ వికాసమత్యావశ్యకతకు తోడ్పడుటకునియు నుడివిరి.

ఇది ప్రజాయుద్ధమనియు బ్రిటిషువారు పోయిన తరువాత జపానువారు ఇండియాకు స్వరాజ్యమిచ్చుట కల్లయనియు నుడివిరి. కాంగ్రెసు నాయకుల విడుదలకు, గాంధీ మహాత్ముడియు వ్యక్తికు ఫాసిజం నాశనమునకు కృషిచేయవలయునని నుడివిరి.

పోటీలు - బహుమతులు

గత మూడుదినములలో సంగీతములోను, సాహిత్యములోను, ఆటలలోను పోటీలు జరిగెను. గెలుచుకొనినవారికి అధ్యక్షులు బహుమతి నిచ్చిరి.

మొన్నటిరోజున శ్రీ పి. రామారావుగారు "ప్రజలు - సాహిత్యం" విషయమును గూర్చి ప్రసంగించిరి. నిన్నటిరోజు సభ సమాప్తి కాంచెను.

ఆర్యవైశ్యమహాసభ

పంచాల, నవంబరు 16:—

ఆర్యవైశ్యమహాసభ సెంట్రల్ కమిటి సమావేశం నవంబరు 21-వ తేదీన మద్రాసులో జరుగనుండనీ, యావన్మంది సభ్యులూ తప్పక హాజరుగావలెనని అధ్యక్షులు శ్రీ రాజా పెద్దిసుబ్బారాయుడు శ్రేష్ఠిగారు తెలియపఱుచుచున్నారు.

నవయౌవనము

కర్మవృద్ధికి ఎ. పి. యూకుతి ప్రసిద్ధమైనదని. శేష్యాంగములకు పుష్టిత్వము నిచ్చి, క్షీణించిన నరములకు పటుత్వము చేకూర్చి ఎల్లరకును దాంపత్య జీవితమందు ఆనందమును కలుగజేయును. వెల సీసా రు. 10/-
మదనమంజరీఫార్మసీ, 184, చైనాబజారు, మద్రాసు
మదురై:—శ్రీవిద్యాభవనిలో డ్రగ్స్, పాన్ రోడ్డు.
కోయంబతూరు:—లక్ష్మీ నారాయణ అండ్ కో.
రాజమండ్రి: శ్యామరావు అండ్ కో., మెయిన్ రోడ్డు.
పాలకొల్లు:—బాంబే మెడికల్ కంపెని.

చదివి ఉచితంగా వాడి చూడండి!

ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో-టానిక్ పెరల్సు (రిజిష్టర్డు)

ఉచితంగా వాడి చూడండి.

నరాల బలహీనత, నుండెదడ, తల తిరుగుట, నుండెలోపోట్లు, శుక్రనష్టము, కల్లనిద్రక్తము, నడుమునొప్పి, ఆకలి లేకపోవుట, మొదలగు చిహ్నాలేమన్న మీకు కనిపించిన ప్రొఫెసర్ జేమ్సు ఎలక్ట్రో-టానిక్ పెరల్సు (రిజిష్టర్డు) ఉచితప్యాకెటికి పోస్టేజికి గాను కాల్గణాల స్టాంపులుపంపి తెప్పించుకొని 2 రోజులు వాడి దానియొక్క అద్భుతమైన గుణాన్ని గమనించండి. 40 పెరల్సు సీసా రు 2/- పోస్టేజిఖర్చులు వేరు. No.C
ఆంగ్లోఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ, బాంబాయి 2.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు)వారి

కుష్ఠు - సుఖ - చర్మ బొల్లి -

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవమందుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట దీక్షితులు పెట్టి, వేనకుటలు రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు— రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, (గోదా గో)

కావలెను

ఇండియాలో అతి పురాతనమైన (1871 లో స్థాపితము) లైఫ్ ఇన్యూరెన్సు కంపెనీ ఆఫీసు తెరవగ మద్రాసు ప్రాంతాన్ని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ఛార్జుకలిగిన ఏజంట్లు కావలెను.
కులపై ఏజంట్లు కావలెను.
వివరములకు
ఎస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ ఏజంట్లు,
బాంబే మ్యూచువల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటి లిమిటెడ్.
సేలం.

పాతసగలను

బంగారము, వెండిసామానులు, వజ్రాలు మొదలయినవి మేము కొనెదము. బజారు ధర ప్రకారము, నగదుగా యిచ్చెదము.

జగన్నాథ్స్ జ్యాయలరీ యెక్స్‌చేంజి,
5జి, చైనాబజారురోడ్డు, దక్షిణపైన, మదరాసు.

నాణ్యమైన సరకులు — BIRUNDA CHOCOLATES MADURA — సరసమైన ధరలు

ప్రస్తుతపు నాగరికత ననుసరించి తయారింపబడిన అన్నిరకముల

రెడిమేడ్ దుస్తులు

మంచి నాణ్యమైన వస్త్రాలు, చక్కనిపనుల కట్టుపనితో తయారైనవి. భారీగా అమ్ముతున్నాము. అన్ని పూర్ణలోను అమ్మకపు ఏజంట్లు కావలెను. మంచి కమీషన్, తగిన సలహాలు.
వివరములకు వ్రాయండి: బృందా రెడిమేడ్ మాన్యుఫాక్చరింగ్ కంపెని,
15 టవుస్కూల్ రోడ్, మధుర.

ఒడుదుడుకులకు నిల్వగల్గినది



కొన్ని సంవత్సరాల క్రితం, ఇండియాలో నమ్మకమైన కొన్ని కంపెనీలను పెట్టుచేసి, మా సర్టిఫైడ్ పెయింటింగు కంట్రాక్టర్లుగా నియమించాలని నిర్ధారణచేసుకున్నాము. వారియొక్క పనితనము, వ్యాపారంలో మంచి పలుకుబడిని బట్టి ఈ సెలెక్షను చేయబడెను.

అప్పటినుంచి, ప్రభుత్వాధికారులను ఖుష్ అయిచేయగా, మూడ్డన్న కొద్ది రకాల పెయింట్లను ఈ కె. అండ్ ఎన్. సర్టిఫైడ్ పెయింటింగ్ కంట్రాక్టర్లకు సరఫరా చేయుచుంటిమి.

మాకు చేరిన జాబులలో కెంటిని చేరు ప్రకటించుటకు మా కెంతయు ఆనందముగా నున్నది. మేము చేసిన ఏర్పాటు అటు మూడే నియమింపబడిన కంట్రాక్టర్లకు, యిటు ప్రజలకు లాభదాయకముగనే యున్నదని యీ జాబులు బాగుపుగేయును.

పెయింటింగు, అలంకార విషయాలలో ప్రజలకు మంచి పలకో నివ్వటకు సిద్ధమైన ఫరం మాత్రమే కె. అండ్ ఎన్. సర్టిఫైడ్ పెయింటింగు కంట్రాక్టరు గుర్తు కలిగియుండును. అటువంటి ఫరమే మా యొక్క పూర్తి తోడ్పాటు పొందగలదు.

Phoolwali Gali, Chowk.
Lucknow 5th June 1943

Messrs Jenson & Nicholson India Ltd.
8, Fairlie Place
CALCUTTA.

Dear Sirs,
I have a great pleasure in informing you that where I have used your paints I have received from my customers the best contentment with my work as to its durability, efficiency and cost etc.
As being your certified contractor, I have much enhanced my business and gathed a popularity through your schemes and I am proud to be a member of the same.
Yours faithfully,

Messrs. Jenson & Nicholson (India) Ltd.
8, Fairlie Place,
Calcutta.

Dear Sirs,
We are taking a great pleasure since we received good opinion from our customers for efficiency and durability of your product, now we feel that your certified contractors have brought a name for our works done. We are pleased to be your approved contractors.
Yours faithfully,

JENSON & NICHOLSON (INDIA) LTD.

మీ జిల్లాలోని సర్టిఫైడ్ జే. అండ్ ఎన్. పెయింటింగు కంట్రాక్టర్లు

ఎం. అరుణాచలం, ఇంజనీరు, జే కంట్రాక్టరు, 172, లాయిడ్సురోడ్డు, రాయపేట, మద్రాసు.
ఎన్. టి. పటేల్, బి. యి., ఎ. ఎం. బి. యి. ఇంజనీర్, జే కంట్రాక్టరు, 134, పూనమల్లి హైరోడ్డు, కిల్పాకు, మద్రాసు.
కె. కమలకన్నన్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, 14, తిరువల్లిక్కేణి, త్రివాండ్రం, కొచ్చిన్, మద్రాసు.
కె. ఎన్. కుప్పన్న, బి. ఎ., కంట్రాక్టరు, సెక్రెటేరియట్ ఎక్స్‌టెన్షన్, త్రివాండ్రం.
పి. నరసప్పగౌడ్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, అనంతపురం.
కరీంతొల్లా సాహెబ్ గారు, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కడప.
టి. హైదర్ సాహెబ్, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కర్నూలు.
వి. పానుమంతరావు, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, బళ్లారి.
టి. రోగయ్య, పి. డబ్లియు. డి. కంట్రాక్టరు, కాకినాడ.
ఆర్. ఎ. రాజగోపాల్, బి. ఎ. బి. ఇ. ఎ. ఎం. సి. ఇ. (ఇండియా) ఇంజనీరు, శ్రీనరసింహరాజరోడ్డు, చెంగల్పట్టు.

నేషనల్ ఇండియన్ లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,

హెడ్ ఆఫీసు: మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్‌బజారు, కలకత్తా.

బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.

బ్రాంచి ఆఫీసు:-1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (డక్కన్).

వెలవని గ్యారంటీరంగునూలు

యే నెంబరు కైనా మాకు వ్రాయుడు

ఏ. ఆర్. పి. సారథి,

రాంనాడ్ రోడు మధుర.

ఈ బలహీనత ఎక్కువకాలం ఉండకుండా చెయ్యండి

ఇబ్బందిపడి చేసిన తర్వాత తిరిగి కొత్త రూపంలో బలంచేకూరుతుంది: తల్లులు కావాలనుకున్నవారు, విద్య తల్లులు తమ బలాన్ని కాపాడుకోడానికీ, తిరిగి బలం పొందడానికీ; మరేరియావల్లనూ ఇంకా ఇతర జ్వరాలవల్లనూ తిరిగిన రక్త నిర్జీవతన కలిగినప్పుడు; ఏ. బి. డి విటమిన్లు లోపించినప్పుడు; అన్ని నిరర్థములయిన బలహీనతకు విటోఫెరిన్ ఒత్తిడు చక్కని ఔషధమును. మాల్ట్ భాగాలు, తేనే అవాసంతో దుర్బలంగా తయారుచేసిన విటోఫెరిన్ పేరుకలిగిన విటమిన్లను, రాకుండాను చేకూర్చును.

I.T.L.

విటోఫెరిన్

సెల్లింగ్ ఏజంట్లు: బెర్డ్ అండ్ కో. లిమిటెడ్

VBK-1-TG

మైసూరు పెయింట్లు వాడుడు

(మెలాక్ అండ్ ఆయిల్ పెయింట్లు)

తయారు చేసినది

మైసూరు గవర్నమెంటు లాక్ & పెయింట్ వర్క్సు

వాడుట సులభము - చాలకాలము మనును - మంచి అందమునిచ్చును.

వివరములకు

ఆఫీసర్ - ఇన్ - ఛార్జి

మైసూరు గవర్నమెంటు లాక్ & పెయింట్ వర్క్సు,

ఎడిగ, మైసూరు.

ఉ. వి. జిల్లా తుపానునష్టము

పరిపంటలకూ, పువ్వు కొరారులకు నష్టం

జి. బోర్డు భవనాలకు చెరుపు

(మా విలేకరులవద్దనుండి)

శ్రీకాకుళం, నవంబరు 14:—

జిల్లాబోర్డు ప్రెసిడెంటు గారు, శ్రీయుతులు గాటేసుక్కల జగన్నాథరాజు, కలిదిండి సన్యాసిరాజుగార్లు 9, 10 వ తేదీలలో గాలివాన పట్టిన ప్రాంతములలో బోర్డు తాలూకుహాస్పిటళ్లు, స్కూళ్లు, ఆస్పత్రులు, రెస్టు హౌసులు, మార్కెట్లు మొదలగునవి యెంతమేరకు చెడినవో చూచుటకుగాను విశాఖపట్నంనుండి చీపురుపల్లి రాజాం పొందూరు శ్రీకాకుళం నర్సన్నపేట మొదలగు ప్రాంతములకు వచ్చి చూచిరి.

చీపురుపల్లిలో డాక్ బంగాళాయున్నూ స్కూలుయున్నూ యింటి పైభాగము బాగా చెడినది. అటులనే రాజాం మిడిలుస్కూలు హాస్పిటలు, రెస్టుహౌసులున్నూ, పొందూరులోని బోర్డుబిల్డింగుయున్నూ శ్రీకాకుళంలో రెస్టుహౌసుతో షెడ్డుయున్న నర్సన్నపేట హైస్కూలులోని హైస్కూలు తాలూకు బ్రాంచిండ్లు 2 పేలమట్టమైనవి, ఒకటి యింకా పెకప్పు యెగిరిపోయెను పెంకుటియిండ్లు నిళ్ల పెంకులతో సహా. ప్రతిగదియందు కన్నములు పడియుండెను. ముఖ్యముగా యీ యుద్ధాను కట్టిన సైన్సు లేబరేటరీహాలు పెంకులూరు పెంకులు అరమైలుదూరాన యెగిరియు, అందున్న ఫర్నిచరు, లాబరేటరీ సామగ్రి చీరుపాలు పగిలి చెడిపోయినవి. ఆస్పత్రి రెస్టుహౌసులు పెంకులు యెగిరిపోయినవి.

కళింగపట్నం ఉప్పుకొరారులు

ఉప్పెనపెట్టుటచే కళింగపట్నం ఉప్పుకొరారులకు, పరిశ్రమవ్యవసాయపొలములకు నష్టం సంభవించినది. సముద్రము ఎగుపోటు పెట్టినది సముద్రప్రాంతవాసులవల్ల తెలియుచున్నది. ఈ ఉప్పెనవలన ఉప్పుకొరారులు చెడినవి. అందున్న ఉప్పు కరిగినది. ఉప్పునీరు పనిపల్లపైకి మట్టి వేసినందున, ఆమళ్లలో పంట సేమాత్రమున్ను యుండదు సరికదా యింకకనీ 2 సంవత్సరములవరకు సరిగా పంటకు పనికి వుండదని రైతు లనుచున్నారు.

ఉప్పు గాలివానకు పూర్వము 3 శేర్లు 0-4-0 లు ఇపుడు 3 శేర్లు 0-6-0 లకు పెరిగినది.

పరిపంటలు

మెట్టపంటలు గాలివానకు బాగా చెడినవి. వర్షాలు సకాలములో లేక మెట్టభూములున్న ప్రాంతాలలో చెరువులు నిండక పుభాలు కొన్నిచోట్ల లేనేలేవు. ఇంకనాళారభూములు వర్షములు పడగానే పుభావేసినవి, దరిమిలా వర్షాలు లేక తెమ్మలేక పొమ్మకిల్లినవి. ఇటుక వర్షాలు పుమ్మిరిగా పడుపరికి ఉత్తరకొర్తి ప్రవేశించింది. అపుడు పుభాలు చేసినారు. తరువాత వర్ష పునీరూ లేదు-ఏటినీరూ లేదు. ఎక్కడ చూచినా సన్నని పీలనెన్నే కన్పించుచున్నది. నిరుటి పంటలో పగుకున్న పొర్పు వుండ వచ్చించుచున్నవి.

ఒక వైశ్యుని దానం

శ్రీ కలివరపు నరసింహులు అను వైశ్యుడు గాలివాన పట్టిన మరుచటిదినమున యిల్లు కాకిలి పోయిన అనాథజనులకు తనయింట భోజనములు పెట్టించియు, ఒక్కొక్కరికీ ఒక్కొక్కరూపాయి లెక్కను 400 మందికి పట్టునుడ్డ తినుతిండి లేక అలమటించు గాలివాన బాధితుల కొసంగిరి.

శ్రీ రెడ్డిపల్లి సత్యనారాయణగారి యాజమాన్యమున నర్సన్నపేటలో ప్రేమసమాజము స్థాపింపబడి ఆయూరి డిప్యూటీ తహసీల్దారువారి కృషివల్లను గాలివాన పెట్టిన రెండవదినమునుండి 4, 5 దినములు గాలివాన బాధితులకు, పేదలకు అన్నసత్రమునందు భుజింపజేసిరి.

శ్రీకాకుళం మ్యునిసిపాలిటీ

మురికి, కుళ్లినయింటిగడ్డి, చెట్లు యిటీక పెంకులతో నిండి యీ గాలివాన వెళ్లిన 5, 6 దినములుగా కుప్పలుకుప్పలుగ యున్న మురికిని శ్రీ కమీషనరు నాగభూషణం నాయుడుగారు మ్యునిసిపల్ స్కావింజర్లకు గాలివానకుగాను అదనము బత్తెములు నిచ్చియు, ప్రత్యేకముగా 50,60 మంది కూలీలను పెట్టియు, శానిటరీస్టాపుకు పుపాధ్యాయులకు, యీపనులను అప్పగించి 8-వ తేదీ సాయంత్రమునకు పట్టణమును యథాప్రకారముగా శుభ్రపరచించిరి. తేకున్న ఈపట్టణము ప్రతిసంవత్సరము యీ దినములలో కలరాయో అమ్మవారో వచ్చియుండేది. ఆమామూలు తప్పక యీ సంవత్సరమున్ను యుండియుండెడిది.

పశువుల మరణం

నడింపల్లి నారాయణరాజుగారి (బొంగ.కోమారు) సర్వితోట ఛాలవరకు నేలనుట్టమైనది. అందు ముఖ్యంగా 15 పశువులు గాలివానకు చనిపోయినవి. ఈ విధముగానే గానుగతాలూకు ఎద్దులు పలుచోట్ల గానుగ పాటలు పడియు సాలలందు గోడలు పడి మరణించినవి. యిప్పిలి లక్ష్మీనారాయణల గారి ఆవులు షుమారు 250/- ఖరీదుగల వున్ని, అనుదాలవలసలో 5 న్ను మరణించినవి.

రిలీపుకమిటీ కార్యదర్శి విజ్ఞప్తి

శ్రీకాకుళం డివిజనల్ రిలీపుకమిటీ కమిటీ సంయుక్తకార్యదర్శి శ్రీ చలిజేపల్లి వాగేశ్వరశాస్త్రిగారు 10,11,12 తేదీలలో కమిటీ వైస్‌ప్రెసిడెంటు శ్రీ చట్టి చినపూర్ణయ్యపంతులుగారితో కలిసి నప్పంగి, శ్రీకూర్మాం, నర్సన్నపేట పోలాకి, సింగుపురం పరిసరములలో పర్యటనచేసి తుపానువలన కలిగిన నష్టములు ప్రజల దీనస్థితులను కనుగొనిరి. ఆ ప్రాంతములందు పరిస్థితులగూర్చి శ్రీ శాస్త్రిగారు యీ దినవ ప్రకటనచేయుచున్నారు.

శ్రీకాకుళం డివిజనల్ పైక్లోను రిలీపు కమిటీ తరపున తుపానువల్ల నష్టపోయినటువంటి గ్రామాలలో తుపానునష్ట నివారణపథకములను దేర్పరచుటకుగాను నేను 10,11 12, తేదీలు అనేకగ్రామములను తిరిగితిని. అనేకమైన గ్రామములు తుపానువల్ల పాడైపోయినవి. పూరియిండ్లు పశువులసాలలు, కోటలు, పెంకుటియిళ్లుకూడా నేలమట్టమైనవి. అందుమూలముగా యీ గ్రామములలోనున్న ప్రజలకు యిల్లులేక యిప్పుడు ఎండకు శీతాకాలపు చలికి ఓర్చుకొని బాధపడుచున్నారు. కొంతమంది తుపానువల్ల పడిపోయిన చెట్లకొమ్మలక్రింద నివసించుచుండుటను చూచిన చాల హృదయవిదారకముగా యున్నది.

బాధితులగు దీనజనులు తుపానుమూలముగా తమ యిండ్లలోయున్న కొద్దిపాటి ఆహారపదార్థములను పోగొట్టుకొని యిప్పుడు విశేషముగా పెరిగిపోయిన ధరలకు ఆహారపదార్థములను కొనలేక పేలకొలదిగా క్షుదార్తులైయున్నారు. ఈ డివిజనులో పెద్దగ్రామములు, చిన్నగ్రామములు తుపానుకు ఆహుతియైనది. గ్రామములలో హెచ్చుగా రైతులు కూలీలునష్టపోయినారు.

నేను యీ తుపానుబాధితుల పరంగా మద్రాసు ప్రభుత్వమునకును, దాతలకును, వివిధసంఘములకును విజ్ఞప్తి చేయునదేమనగా యీ లక్షలకొలదిగానుండి క్షుదార్తులను బాధనుండి రక్షించుటకు ధనసహాయము వస్తుసహాయము చేయవలెను. అట్లుచేసి వారివారిధర్మములను నిర్వర్తించుకొనవలెనని ప్రార్థించుచున్నాను.

ముస్లిం ప్రధానులకు వైస్రాయిదర్శనం

న్యూఢిల్లీ, నవంబరు 16:—

బెంగాల్, పంజాబ్, సరిహద్దు, సింధు రాష్ట్ర ప్రధానులకు వైస్రాయి దర్శనమిచ్చాడు.

బందరులో మునిసిపల్ కౌన్సిలు ఉపఎన్నిక

బందరు, నవంబరు 12:—

బందరు మునిసిపల్ కౌన్సిలుకు 14 వ వార్డు, 2 వ వార్డుకు ఉప ఎన్నికలు జరిగినవి. 14 వ వార్డులో శ్రీ కె. వి. రమణయ్యనాయుడు గారును, డా॥ చల్లా రామకృష్ణారావుగారు పోటీచేసిరి. 10 వ తేదీ జరిగిన ఎన్నికలలో నాయుడుగారికి 361 ఓట్లు డాక్టరుగారికి 268 ఓట్లు రాగా నాయుడుగారు గెలిచినటుల నిన్నటిరోజున ఎలక్షన్ ఆఫీసరుగారు ప్రకటించిరి. 2 వ వార్డులో జనాబ్ మహబూబు అలిఖాన్‌సాహెబుగారు పోటీలేకుండా ఎన్నుకొనబడిరి.

కౌన్సిలు వైర్‌మన్ పదవి 24-8-43 తేదీ నుండి ఖాళీగా యున్నదానికి 22-11-43 తేదీ ఉదయం 9 గంటలకు ఎన్నిక జరుగనియు, శ్రీ కె. వి. రమణయ్యనాయుడుగారు అభ్యర్థిగా నిలబడుదురనియు తెలియుచున్నది. వీరికి పోటీ యుండదని కూడా తెలియుచున్నది.

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము లివర్, స్ప్లీను ఉబ్బరము, కాలిమెర్లు మగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుర్గుణములు కలుగవు. జ్వరాన్ని, జ్వరలక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులగు గర్భిణీస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES, Post Box No. 12210 Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: లిపరైట్సు కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

"లివరైట్స్"

పిల్లల కడుపులో బల్లవ్యాధికి

భారత శాసన సభ

(1-వ పేజి తరువాయి)

సహాయం చేసేవారందరిని ప్రభుత్వం వారు స్తుతిస్తున్నారు. ఇక్కడనుంచి సరుకు తెప్పించుకున్నపుడు వారెవరూ నోరుమెదపలేదేమి? బ్రిటిషు ప్రభుత్వం ఏవో కొన్ని నౌకలు యిచ్చినంత మాత్రాన గొప్పగా ఒరిగించినట్లు ప్రకటించుకోవడం యెందుకు? గత నాన్లోడ్లలోనూ బ్రిటనుకోసంపని చేసిన నౌకలు ఇండియన్ రిజిస్టరులో 40 వున్నయి. వాటిలో ఒక్కఅరడజనైనా యిందుకు విని యోగించలేనిదని భారత ప్రభుత్వం యెందుకు అడగలేదు?

'కావలసింది రాయల్ కమిషను కాదు'

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు నియోగిగారి సవరణను బలపరుస్తూ నిజస్థితిని కనుక్కొనేసంఘం కావాలికాని రాయల్ కమిషనుతో పనిలేదన్నారు. క్షామానికంతకూ రాష్ట్రీయమంత్రులే కారకులని ఎమెరీగారు చెప్పినపుడు ఇంకా రాయల్ కమిషను కావాలని ఆయనతో చెప్పాలంటే నలుగురూ నవ్విపోతారు. ఇవాళ ఒరిస్సాలో వున్నస్థితి రేపు విశాఖపట్నంలో రావచ్చు. కిర్పీగారు చిత్రించిన రేషనింగ్ యంత్రం అంతా బాగానే కనిపించవచ్చు. దీనివల్ల అన్నం పుడుతుందా? ఐరోపాలో ఒక్కొక్క దేశాన్ని విమోచన చేసినకొద్దీ మిత్రరాజ్యాల ఆహారపదార్థాలు అటుపోతాయిగాని ఇటు చూపు ఉంటుందా? స్టర్లింగు నిలవలను వినియోగించి ఆహారసరఫరాకు నౌకలు కొన్ని శాశ్వతంగా ఉపయోగపడేట్టు భారతప్రభుత్వం ఎందుకు ఆలోచించరాదు?

మిలిటరీ చాలా వృథాచేస్తోంది

సర్ ఫ్రెడరిక్ జేమ్సుగారు మాట్లాడుతూ ఇల్లా చెప్పారు:—

రేషనింగు అంతా సమంగా వర్తింపజేస్తున్నారా అని అడుగుతున్నాను. బెంగుళూరులో మిలిటరీ ఉద్యోగుల ఆశ్రితులకు మామూలు ప్రజకన్న 12 రెట్లు హెచ్చు ఇస్తున్నారు. ఈ విషయంలో భారత ప్రభుత్వం జోక్యం చేసుకోకతప్పదు. మిలిటరీ గార్డాల్లో కూడా చాలా ఆహారపదార్థాలు వృథా అవుతున్నయి (వినండి వినండి). ఒకవంక ప్రజలు తిండిలేక మలమల మాడుతూంటే మిగిలిన రొట్టెలను ఎరువుగా చెయ్యటం ఎల్లా అని ఒక శాస్త్రజ్ఞుణ్ణి అధికారులు అడిగారట! దక్షిణ ఆర్మీకమాండరు ఈ విషయమై విచారిస్తున్నాడు. ఆయన సరిగనచర్య తీసుకుంటాడని ఆశిస్తున్నాను.

మిత్రరాజ్యాల బాధ్యత

ఈ దుస్థితికి భారతప్రభుత్వ బాధ్యతే వున్నది. అయితే ముఖ్యమైన బాధ్యత బ్రిటిషుప్రభుత్వానిది. అంతేగాక మిత్రరాజ్యాల బాధ్యతకూడా వుంది. వివిధ దేశాలు స్వచ్ఛందంగా సహాయం పంపటం ఒక సుగుణం. మిత్రరాజ్య యుద్ధయత్నాలలో భారతదేశ అవసరాలను ప్రధానంగా పరిగణిస్తే తప్ప ఆ దేశాలసహాయం కార్యరూపం దాల్చటానికి వీలుండదు. దేశంలో ఆర్థికస్వాతంత్ర్యం వుంటేనేగాని రాజకీయ స్వాతంత్ర్యం రాణించదు.

రవాణా సౌకర్యాలు

రవాణాశాఖ సభ్యుడు సర్ ఎడ్వర్డు బెంథాల్‌గారు రవాణాసౌకర్యాలు లేకపోవటంవల్ల బెంగాల్‌లో దుస్థితివచ్చిందంటే ఒప్పుకోలేమన్నారు. ఇంకకు తగిన అంశాలు ఆధారం గనుపరుస్తూ పంజాబులో ఆహారపదార్థాలు కనిపించక వేగన్లు రోజులకు తరబడి పడియున్నదన్నారు.

లిన్లిత్గోకు అప్రతిష్ఠ

నవాబ్ జాదాలియాకత్ ఆలీఖాన్‌గారు ముందుకు మంచివిధానం కావాలంటే గత పరిస్థితులను, ప్రస్తుత పరిస్థితులను విచారించటానికి రాయల్ కమిషను నియామకం అవసరమన్నారు. ఆహారశాఖను ఐరోపీయ సభ్యులతో ముంచెత్తేశారు. దేశంలో అధ్వాన్నపు రోజులలో లిన్లిత్గో ఆధిపత్యం చలాయించాడు. ఈ అప్రతిష్ఠ అంతా లిన్లిత్గో ప్రభువుది. రైతును బానచేస్తాడు, చెయ్యటానికి వచ్చాడని చెప్పిన వైస్రాయి దేశాన్ని ఘోరాలపాలు చేసిపోయాడు. భారతదేశ ఐశ్వర్యాన్ని గూర్చి ఆయన చూపించిన శ్రద్ధ ఆర్థిక పరిస్థితుల బాగుచెయ్యటానికి వినియోగించి వుంటే పరిస్థితు లింత చెడిపోయేవి కావు. లిన్ లిత్గో తన బాధ్యతనూ, విధిని గుర్తించలేదు. ఇవాళ మిలిటరీ సహాయం చేస్తున్నారంటే అడిగితే నాల్గునెలల క్రితం కూడా చేసేవారే కదా! ఆ విధంగా ఎన్నో జీవాలు దక్కేవి.

వేవెల్ ప్రశంస

బెంగాల్ విషయంలో వేవెల్ ప్రభువు చూపినశ్రద్ధ ప్రశంసనీయం. ఆహారకార్యదర్శి ఉపన్యాసం తన్నుతాను గర్హించుకున్నట్లుంది. తప్పులు చేసిన ప్రభుత్వం పదవిలో వుండటానికి అర్హంకాదని ఆయన అంగీకరించాడు. భారతప్రభుత్వ మేదో విధానాన్ని ఆలోచిస్తోందన్నారు. అదైనా ప్రజల కింత అన్నం పెడుతుందనుకుందాం.

(2 పేజి చూడుడు)

వంటయింటి సంగీతం మళ్లీ వినబడుతున్నది

దక్షిణ భారతపు వంటయిళ్లలోనుంచి నిరుత్సాహం, నిశ్శబ్దం పోయినవి. కామధేనుపు అభిరుచవాలు—పిండికూరల సంగీతాలూ, వంటల గానం గాలిలో వ్యాపిస్తున్నవి. సంతోషదాయకాలయిన లడ్డు, జాంగిరీ, పేణి, ఉప్పుపిండి, పేమియా, బజ్జీ మన మనసును తృప్తిగా భుజింతాము. కామధేను వీటిని చక్కగా తయారుచేస్తుంది. దీనిలో చెమ్మలేదు, వాసనలేని వంటసాధనం. దీనిలో ఆరోగ్యకరమయిన పైటమిన్లు అధికంగా వున్నవి. శ్రేష్ఠమయిన నేయివలె పూసకట్టుతుంది. కామధేను శుభ్రంగా ఉంటుంది. చేతితో తాకబడదు. 4 గ్యాలనులు 10 పౌనులు, 5 పౌనులు టిన్నులలో సీలు చేయబడి అమ్మబడుతుంది. ఇది పొడుపు కూడా—నేయికన్నా, వెన్నకన్నా చౌక, అయినా, వాటిఅంత మంచిది.



మంచి వంటవారు కోరేది

కామధేను వనస్పతి

తయారుచేయువారు:

మెట్టూరు కెమికల్ అండ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్

మెట్టూరుడాం — దక్షిణ ఇండియా

KVK 2 TG

కామధేను వనస్పతికి

ఆంధ్ర, దత్తమండలములలో

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:

ఆనంద్ బ్రదర్సు, బెజవాడ.

ఆఫీసులు:

మద్రాసు - బొంబాయి - బెంగుళూరు - షిమోగా.

కాగితం, పెన్సిలు, ఖర్చు కాకుండా

ఎప్పుడూ, "మేజిక్ స్లేట్ల" నువాడండి. హిందూదేశములో ప్రప్రథమమున కనిపెట్టబడిన నూతనసాధనం. ఏ పుడకతోనైనా వ్రాస్తుంది. ఎన్నిసంవత్సరాలైనా పనిచేస్తుంది. కాలేజీలలోను, ఆఫీసులలోను, వ్యాపారసంస్థలలోను విరివిగా ఉపయోగింపబడుతున్నాయి. ప్రతిపట్టణములోను స్టాకిస్టులు కావాలి.

ది ఆంధ్రా ఇండస్ట్రీస్, (రిజిస్టర్డు), ఆకివీడు (M. S. M. Ry.)

పునర్యౌవనం పొందేదెట్లా?

రేజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించునన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజుననే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు ఔషధాలున్నవి. ఒకటి లోపలికి పుచ్చుకునేది. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తికాలానికి రేజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటిమోతాదుకే కనిపించును. ఆరోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వన సౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)

పూర్తిమోతాదు రు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం. నిగ్రహశక్తిగలవారికి మాత్రమే ఔషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA, Kalan Mahal (A.P.M.) P. B. 41, DELHI.

స్టాకిస్టులు: అప్పా అండ్ కో, వైనాబజారు, మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No, 7, Thambu Chetty Street, G.T. Madras.